వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 25 నవంబర్ 2025 16 పేజీలు



## మహా జాతరపై జిల్లా ఎస్పీ
# ఫోకస్




- నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రామ్నాథ్ కేకన్‌కి
- మేడారంలో పూజారులు ఘన స్వాగతం..
- మేడారం జాతర నిర్వహణపై సమీక్ష..
- సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపుపై చర్చలు..

2026 జనవరి 28 నుండి 31 తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఈ మహా జాతరకు సుమారు కోటిన్నర మంది సమ్మక్క సార్లమ్మ తల్లులను దర్శించుకుంటారు. ఈ క్రమంలో మహా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా క్షేత్రస్థాయిలో రక్షణ కల్పించేది పోలీస్ శాఖానే. ఈ మహా జాతర మొత్తంలో హైలెట్‌గా నిలిచేది పోలీసులు సేవలే.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

2లో

## మంత్రి ఇలాకలో...
# మీసేవా కేంద్రాల బంద్

### మీసేవ సేవలు సులభతరం చేయడంపై మీసేవ కేంద్రాల బంద్



జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తన శాఖ పరంగా చేసిన నూతన ఆవిష్కరణకు సోంత జిల్లా నుంచే వ్యతిరేకత వ్యక్తం అయ్యింది. వాట్సాస్ ద్వారా పౌరసేవలను సులభతరం చేస్తూ మంత్రి శ్రీధర్‌బాబు తీసుకున్న నిర్ణయంపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీసేవ కేంద్రాల నిర్వహకులు సోమవారం కేంద్రాలను మూసివేసి బంద్ పాటించారు.

2లో



## పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలి..

2లో

- మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం..
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ...

పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు.
ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

# అవినీతి దందా..!

- ఆర్టీఓ కార్యాలయంలో రాజ్యమేలుతున్న అవినీతి....?
- బ్రోకర్ల చాటున జరుగుతున్న అవినీతి దందా
- ప్రతి రోజు చేతులు మారుతున్న రూ.లక్షలు
- కార్యాలయంకు వెళ్లలంటే జంకుతున్న సామాన్యులు




12లో

*జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆర్టీఓ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుందా....?. కార్యాలయలంలో రోజు రూ.లక్షల్లో చేతులు మారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ ప్రజల నుంచి పైస్థాయి వ్యక్తుల వరకు ఆర్టీఓ కార్యాలయం వైపు వెళ్లలంటేనే జంకుతున్నారు. పైసా లేనిదే పని కాదాని.... పైసా ఇవ్వకపోతే పని పక్కన పెట్టేస్తారని సామాన్యులు ఆవేదన చెందిన సందర్భాలు కోకోల్లలు. ఆర్టీఓ కార్యాలయంలో పని అంటేనే జనాలు జంకుతున్నారంటే ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఏది ఏమైనా జిల్లాలో ఇంత పెద్దమొత్తంలో బహిరంగంగా అవినీతి జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం కొసమెరుపు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి.

## అడ్డదారిలో
# అక్రమ వెంచర్



- అనధికారిక వెంచర్లతో సామాన్యులకు బురిడీ
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ప్రభుత్వ ఉద్యోగి
- కోటి రూపాయల ఆధాయాన్ని వెనకేసుకునట్టు సమాచారం
- ప్రభుత్వ ఉద్యోగికి సహకరించిన బల్దియా ఉద్యోగులు

2లో

వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ఏలాంటి పర్మిషన్ లేకుండ అక్రమ వెంచర్లు చేసి కోట్ల రూపాయల సంపాదనాకు పాల్పడ్డాడు. అక్రమార్జ వృత్తిగా మలుచుకొని అమాయక ప్రజల ను బురిడీ కొట్టిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి అడ్డదారి పనులు చేయడం పలువు రిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అతగాడి అడ్డమైన పనులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని చుట్టు ప్రక్కల గ్రామాల వ్యవసాయ రైతులు కోరుతు న్నారు. వివరాల్లోకి వెళ్ళితే గ్రేటర్ వరంగల్ కు కూత వేటు దూరంలోని 44 డివిజన్ లో ఓ గ్రామానికి చెందిన వ్యవసాయ భూములను కొనుగోలు చేసి అనుమతులు లేకుండా అక్రమ వెంచర్ చేసి విక్రయాలకు పాల్పడుతున్నాడు.
వరంగల్ సిటి ప్రభాతవార్త

# అడ్డదారిలో అక్రమ వెంచర్


అనధికారిక వెంచర్లతో సామాన్యులకు బురిడీ

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ప్రభుత్వ ఉద్యోగి

కోటి రూపాయల ఆధాయాన్ని వెనకేసుకునట్టు సమాచారం

ప్రభుత్వ ఉద్యోగికి సహకరించిన బల్దియా ఉద్యోగులు

**వరంగల్ సిటి నవంబర్24 ప్రభాతవార్త ::** వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ఏలాంటి పర్మిషన్ లేకుండ అక్రమ వెంచర్లు చేసి కోట్ల రూపాయల సంపాదనాకు పాల్పడ్డాడు. అక్రమార్జవృత్తిగా మలుచుకొని అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి అడ్డదారి పనులు చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అతగాడి అడ్డమైన పనులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని చుట్టు ప్రక్కల గ్రామాల వ్యవసాయ రైతులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే గ్రేటర్ వరంగల్ కు కూత వేటు దూరంలోని 44 డివిజన్ లో ఓ గ్రామానికి చెందిన వ్యవసాయ భూములను కొనుగోలు చేసి అనుమతులు లేకుండా అక్రమ వెంచర్ చేసి విక్రయాలకు పాల్పడుతున్నాడు. కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వ్యక్తి వైద్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండడం మరో విశేషం. అవినీతికి అలవాటు పడి అదనంగా వస్తున్న సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతూ అక్రమ వెంచర్లకు అండగా నిలుస్తున్న బల్దియా అధికారుల తీరును చూసి నగర ప్రజలు మండిపడుతున్నారు. నగరంలో ఇంటి నిర్మాణం చేసుకున్న కొంతమందికి



ఇంటి నెంబర్ల కోసం కాళ్ళు అరిగేలా తిప్పుకుంటారు. అన్నీ సరిగా ఉన్నా ఇంటి నెంబర్లు ఇవ్వడం లేదని ఏరియా అధికారులు, బల్దియా ఉద్యోగుల పై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ సరైన పత్రాలు లేకుండానే వెంచర్ లో ఉన్న మొత్తం 20 ప్లాట్ల కు ఒకే ఇంటి నెంబర్తో రిజిస్ట్రేషన్ కు సహకరించిన వైనం చూసి అధికారుల పై దుమ్మెత్తి పోస్తున్నారు.అక్రమ వెంచర్ తో వైద్య శాఖ ప్రభుత్వ ఉద్యోగి కోట్ల రూపాయలు సంపాదన ఉంటే ఏలాంటి పత్రాలు,ఇంటి నిర్మాణం లేకుండా అన్ని ప్లాట్స్ కు ఇంటి నెంబర్లు కేటాయించిన అధికారులకు లక్షల్లో చేతి వాటం జరిగినట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అమాయక ప్రజలను ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న వ్యక్తి పై కమిషన్లకు ఆశపడి అడ్డదారులు తొక్కుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భద్రకాలి అమ్మవారు మన్నించవండి

అమ్మవారికి ఆరడుగుల పూల మాల కరువు

అలంకారంపై నిర్వాహకులు పాలనాధికారుల నిరక్ష్యం

భక్తులు మాలలు సమర్పించే వరకు ఎదురు చూపులేనా

ఆలయ కైంఖర్యాల ప్రత్యేక నిధులు ఏమైతున్నట్టు

ఆలయ అర్చకులు, నిర్వాహకులపై మండి పడుతున్న భక్తులు

వరంగల్ సిటీ ప్రభాతవార్త :

వ్తరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన భద్రకాళీ దేవస్థానంలో అర్చకుల నిరక్ష్యం, నిర్వాహకుల, పాలకమండలి విధానంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం భద్రకాళి అమ్మవారు కనీసం పూలమాల లేకుండా దర్శనం ఇవడంతో భక్తులు అగ్రహాం వ్యక్తం చేశారు. భక్తులు పూలమాలలు తీసుకొచ్చి ఇస్తేనే అమ్మవారికి అలంకరణ చేస్తారా అని మండిపడుతున్నారు. ఆలయంకు భక్తులు సమర్పిస్తున్న కానుకలు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఆలయానికి కేటాయించిన కైంఖర్యాల నిధులు ఎటు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూలమాలలతో అలంకరణ చేయలేక పోవడం అధికారుల పాలకమండలి అసమర్థకు నిదర్షనం అంటున్నారు. కార్తీకమాసం పోయి మార్గశిర మాసం మొదటి సోమవారం ఉదయం ఏడు గంటలు అవుతున్నా అమ్మవారికి అలంకారం లేకపోవడం ఏంటని వాపోతున్నారు. ఇటీవల హుండీ లెక్కింపులో 65,93,48 నగదు, విదేశీ కరెన్సీ 2483 యూ.ఎస్.ఏ డాలర్లు, 55 ఆస్ట్రేలియా డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు, 15 యూ.ఏ. ఈ దిరమ్స్ 3 ఖతర్ వచ్చినట్లు ఆలయ అధికారుల లెక్కలే చెప్పాయని గుర్తు చేశారు. అమ్మవారిని దర్శించుకోడానికి దేశ విదేశాల నుండి భక్తులు వస్తున్నారని అంటున్నారు. అలాంటి భద్రకాళి అమ్మవారిపై నిరక్ష్యం వహించిన పూజారులు, అధికారులు పాలక మండలి, సభ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేశారు.వల్లభ గణపతిభద్రకాళి దేవస్థానంలో వరుణ స్థానంలో కొలువు తీరిన వల్లభ గణేశుడి ఆలయం ఉదయం ఏడైనా తలుపులు తెరవక పోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. వల్లభ గణపతి మహిమలు తెలిసి తెలియక నిరక్ష్యం చేస్తున్నారని వాపోతున్నారు. వల్లభ గణపతి పూజవల్ల ఆర్థిక సమృద్ధి, ప్రేమపూర్వక సంబంధాలు, విజయం, అడ్డంకుల తొలగింపు, మానసిక శాంతి వంటి ప్రయోజనాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఆయనను దర్శించుకోవడం వలన భావోద్వేగ నష్టం వంటి సమస్యలు తొలగి పోతాయని ఏదైనా పనిని ప్రారంభించేటప్పుడు వచ్చే అడ్డంకులను తొలగిపోతాయని శాస్త్రం చెబుతుందని అంటున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారిని వివరణ కోసం ఫోన్లో సంప్రదించే ప్రయత్నం చేయగా మొబైల్ లిఫ్ట్ చేయక పోవడంగమనార్హం.

## పేదరికం తగ్గాలంటే

# మహిళల చేతిలో డబ్బు ఉండాలి..

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం..

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ...

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో :** పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..పేదరికం తగ్గాలంటే మహిళ ల చేతిలో డబ్బు ఉండాలని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. తెలంగాణలో అడబిడ్డలకు చీరలు సారే ఇవ్వడం అనవాయితి అని మహిళలు సంతోషంగా ఉంటే ఇల్లు సంతోషంగా ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలు ధైర్యంగా, ఆర్థికంగా ఎదగాలని ఇందిరా మహిళా శక్తి అని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. మహిళలు ఆకాశంలో సగమని, పురుషులతో సమానంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. మన్నిక నాణ్యత కలిగిన చీరెలు పంపిణీ చేస్తున్నామని సిరిసిల్లలో మహిళా సంఘాల సభ్యులు పరిశీలించి నీలి రంగులు చీరెలు ఎంపిక చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్రంలోని ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలని పిలుపునిచ్చారు.మహిళా సంఘంలో సభ్యులుగా ఉంటే మహిళలకు భరోసా అని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ద్వారా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లకు 6 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పకడ్బందీగా చీరెలు పంపిణీ చేస్తున్నామని ఆధార్, ఫోటో తీసుకుంటున్నామని వివరించారు. కష్టాలు శాశ్వతం కాదని, కన్నీళ్లు పెట్టుకోవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు. మహిళలంటే శక్తి, యుక్తి ఉండాలని స్పష్టం చేశారు.మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్తు కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, మీసేవ కేంద్రాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు వంటి అంటే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరున మంజూరు చేస్తున్నామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మూడున్నర ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంటే ఒక మెగావాట్ సామర్థం కలిగిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మహిళల పేరున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన 6 కోట్ల రుణాన్ని వడ్డీలేని రుణాన్ని అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ పథకం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధనకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమై పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నదే. ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కొత్తపల్లి గోరి, చిట్యాల, గణపురం, శాయంపేట మండలాలలో మహిళల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చామని వారికి నెలకు 70 వేల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలు అందించనున్నామని, రుణాలను. సద్వినియోగం చేసుకొని పాడి యూనిట్లు వంటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. గణపురంలో 250 కోట్లతో మిర్చి నుండి ఆయిల్ తీసే పరిశ్రమ, అలాగే గాంధీనగర్లో 200 కోట్లతో హైదరాబాద్, వరంగల్ కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నామని వివరించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టామని ఇందుకోసం నెలకు ప్రభుత్వానికి 400 కోట్ల రూపాయలు భారం పడుతున్నట్టు తెలిపారు. సంవత్సరానికి 4 వేల కోట్లు భారం అయినప్పటికీ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మండల ప్రజలకు అత్యవసర సేవలకు అంబులెన్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆడబిడ్డల ఆశీస్సులు ఈ ప్రభుత్వానికి ఉండాలని ఆయన తెలిపారు. మండలంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు పంచాయతీరాజ్ శాఖ నుండి 52 కోట్ల రూపాయలు సీతక్క మంజూరు చేసినందుకు అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి మంచి పథకమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి అన్ని జిల్లాల్లోని మహిళ సంఘాలకు చీరలు పంపిణీ కార్యక్రమా న్ని చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మహిళా శక్తి ద్వారా మహిళలు అభివృద్ధి సాధించాలని ఆయన స్పష్టం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ద్వారా పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మహిళల పేరుతో క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. మహిళ లకు సోలార్, ఎట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నామని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా యంత్రాంగం మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా ఉంటుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీడీవో రాంప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇలాకలో...

# మీసేవా కేంద్రాల బంద్

మీసేవ సేవలు సులభతరం చేయడంపై మీసేవ కేంద్రాల బంద్

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, నవంబరు 24:** రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తన శాఖ పరంగా చేసిన నూతన ఆవిష్కరణకు సొంత జిల్లా నుంచే వ్యతిరేకత వ్యక్తం అయ్యింది. వాట్సాస్ ద్వారా పౌరసేవలను సులభతరం చేస్తూ మంత్రి శ్రీధర్‌బాబు తీసుకున్న నిర్ణయంపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీసేవ కేంద్రాల నిర్వహకులు సోమవారం కేంద్రాలను మూసివేసి బంద్ పాటించారు. మరోవైపు జిల్లాలో 10 నూతన మీసేవ కేంద్రాల ఏర్పాటును సైతం వ్యతిరేకిస్తూ జిల్లా మీసేవ కేంద్రాల నిర్వహకులు బంద్‌లో పాల్గొన్నారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం, పలువురు నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పనే ధ్యేయంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఇచ్చిన నూతన మీసేవ కేంద్రాల ఏర్పాటును ఇప్పుడున్న మీసేవ కేంద్రాల నిర్వహకులు బహిరంగంగా వ్యతిరేకిస్తూ బంద్‌లో పాల్గొనడం గమన్వారం. మరోవైపు ఆదివారం మంత్రి శ్రీధర్‌బాబు జిల్లాలో విస్తృతంగా పర్యటించి వెళ్లిన మరునాడే మీసేవ కేంద్రాల బంద్ జరగడంపై శోచనీయం. జిల్లా మీసేవ కేంద్రాల బంద్‌పై మంత్రి పోలీస్ ఉన్నతాధికారుల వద్ద ఆరా తీసినట్లు సమాచారం.

# మహా జాతరపై జిల్లా ఎస్పీ ఫోకస్

నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టి సుధీర్ రామ్నాథ్ కేకన్‌కి

మేడారంలో పూజారులు ఘన స్వాగతం..

పోలీస్ అధికారులతో మేడారం జాతర నిర్వహణపై సమీక్ష..

సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు పై చర్చలు..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** 2026 జనవరి 28 నుండి 31 తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఈ మహా జాతరకు సుమారు కోటిన్నర మంది సమ్మక్క సార్లమ్మ తల్లులను దర్శించుకుంటారు.ఈ క్రమంలో మహా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా క్షేత్రస్థాయిలో రక్షణ కల్పించేది పోలీస్ శాఖానే.ఈ మహా జాతర మొత్తంలో హైలెట్‌గా నిలిచేది పోలీసులు సేవలే. ఈ క్రమంలో ఇటీవనూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రామ్నాథ్ కేకన్ మేడారం మహా జాతరను విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో ముందు కదిలారు. ఆదివాసి సాంప్రదాయాలతో మేడారంలో జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం.ఆదివాసి ఆరాధ్య దైవాలుగా వెలసిన మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల గద్దెలను ములుగు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ రామ్నాథ్ కేకన్ సోమవారం ఆదివాసి సంస్కృతి ఆచార సంప్రదాయాల ప్రకారం అమ్మవార్ల గద్దెలపై పసుపు కుంకుమ బంగారం బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు మొదట మేడారం పూజారులు దేవాదాయ శాఖ అధికారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికారు.అనంతరం అమ్మవార్లకు మొక్కులు సమర్పించారు.స్థానిక పోలీస్ అధికారులతో జాతర పరిసరాలలో పర్యటించారు.ప్రజలతో మమేకమై సాధారణ సామాన్యుడిలా జిల్లా ఎస్పీ పర్యటన మేడారంలో సాగింది. ఆయన వెంట స్థానిక పోలీస్ అధికారులు సివిల్స్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులున్నారు.ఎస్పీగా ఉన్న అధికారి ఏకే47 తో వన దేవతలకు ఆహ్వానం పలకాలి.మేడారం జాతరలో ఎక్కడ ఎలాంటి లోటు లేకుండా జాతర విజయవంతం చేయడంలో పోలీసుల పాత్ర కీలకం.మేడారం జాతర అంటేనే పోలీసులకు కంటిమీద కునుకు ఉండదు.కొన్ని రోజులపాటు వేసుకున్న ప్లానింగ్ జాతర సక్సెస్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రామ్నాథ్ కేకన్ కి గత జాతరలో ఏఎస్పీగా పని చేసిన విశేష అనుభవం ఉంది.ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అధికారే మేడారం జాతర బందోబస్తు బాధ్యతలు చూస్తారు.ఎస్పీగా ఉన్న అధికారే వనదేవతలు వనం నుంచి గద్దె మీదకు వచ్చే సందర్భంగా ఏకే 47 తో ఆహ్వానించాల్సి ఉంటుంది.

## పల్లగుట్టలో అభివృద్ధి పనుల ప్రొసీడింగ్ కాపీలు అందచేత

**చిల్పూర్, నవంబరు 24 (ప్రభాతవార్త) :**
నియోజకవర్గంలోని ఈఆర్ఎల్ గార్డెన్‌లో నియోజకవర్గస్థాయి ముఖ్య



కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, పల్లగుట్ట గ్రామనాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా పల్లగుట్టకు ఎస్సీ కమిటీ హాల్‌కు రూ.10లక్షలు, హెల్త్ సబ్‌సెంటర్‌కు రూ.5లక్షల విలువైన ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందచేశారు. ఈసందర్భంగా పల్లగుట్ట గ్రామాభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, పొట్లపల్లి శ్రీధర్‌రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

## వీఎస్ఆర్ నగర్‌లో చీరల పంపిణీ

**బచ్చన్నపేట, నవంబరు 24 (ప్రభాతవార్త) :**
మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని అని విఎస్ఆర్ నగర్



గ్రామకాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని విఎస్ఆర్ నగర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రూబిన సుల్తానా ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివోలు గోవింద, సిద్దేశ్వరి, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు బొడ్డు యాదయ్య, గొడుగు కనకరావు, సనాది రామచంద్రం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి ఎలక్ట్రికల్ ఎడీఈగా సుధాకర్

**రఘునాథపల్లి, నవంబరు 24 (ప్రభాతవార్త) :**
రఘునాథపల్లి ఎలక్ట్రిసిటీ సబ్ డివిజన్ ఏడీఈ గా పి.సుధాకర్ సోమవారం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా



ఏడీఈ మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పై తనని నేరుగా సంప్రదించాలని, రైతులను గాని ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణమే పరిష్కరిస్తానని వారు అన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ అధికారులు నూతన ఏడిఈకి స్వాగతంపలికి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏడిఈ అనిల్ కుమార్, ఏఈలు రాహుల్, రవీందర్ సబ్ ఇంజనీర్ శ్రీధర్, రాజు ఈర్య ఫోర్‌మెన్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వలక్ష్యం

**రఘునాథపల్లి, నవంబరు 24 (ప్రభాతవార్త) :**
ఆడపడుచులకు చీర, సారెపెట్టి గౌరవించడం తెలంగాణ సాంప్రదాయమని, కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. రఘునాథపల్లి మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కమ్యూనిటీ హాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు



రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండలకాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, తహసీల్దార్ ఫణికిషోర్, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్, ఎస్ఐ డి.నరేష్, గాదె మహేందర్‌రెడ్డి, ఎండి. బాషుమియా, నీలం, యువరాజ్, యాద రాములు, ఇబ్రహీం పాష, కడారి రవి, ఐకేపి ఏపిఎం ఎల్లస్వామి, సీసీలు రేణావతి, రమాదేవి, సరోజన, యాదగిరి, వివోఏలు పద్మావతి, షరీపా, కీర్తన, లక్ష్మీ, శశికళ పాల్గొన్నారు.

**- మండెలగూడెంలో చీరల పంపిణీ..:**
కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను మండలంలోని మండేలాగూడెం గ్రామంలో సోమవారం చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ నరేష్ కుమార్, వీఏ సంఘం అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ డ్యాగల, మాజీ సర్పంచ్‌లు ఉతేపు ఉమ, లకవత్ కృష్ణ, గ్రామ పెద్దలు సిద్దేశ్వర్, గట్టయ్య, సత్యనారాయణ, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్ళు, అరూరి గంగా, ముప్పిడి లక్ష్మణ్, ఉడుత రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం సామూహిక గీతాలాపన

**రఘునాథపల్లి, నవంబరు 24 (ప్రభాతవార్త) :**
స్వాతంత్ర్య సంగ్రామ నినాదం వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రతీగ్రామంలో సోమవారం సామూహిక గీతాలాపన



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అనంతరం వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కావటి ముత్యాలు, బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, ఉడుత రంజిత్, తుమ్మలపల్లి సోమేశ్వర్, విజయభాస్కర్‌రెడ్డి, వసంత్, శ్రీనివాస్, దామోదర్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## కారులో జర్నలిస్ట్ సజీవదహనం

### ఉదయం 5:30 గంటల ప్రాంతంలో ఘటన

### హన్మకొండ భీమారంలో విషాదఛాయలు

### కన్నీరుమున్నీరవుతున్న కుటుంబీకులు

**వరంగల్ క్రైం నవంబర్24 (ప్రభాతవా**
హైదరాబాద్ శివారు షామీర్‌పేట సమీపంలోని బాహ్య వలయ రహదారిపై సోమవారం వేకువజామున జరిగిన ఘోర ప్రమాదంలో యువ జర్నలిస్ట్, వ్యాపారవేత్త తాళ్ళపల్లి దుర్గప్రసాద్(31) కారులోనే సజీవదహనమయ్యాడు. హన్మకొండ జిల్లా భీమారం వినాయకుడి గుడి



సమీపంలో నివాసముంటున్న దుర్గప్రసాద్ ఈ69 ఛానల్ రాష్ట్ర బ్యూరోగా పనిచేస్తూనే చేపల చెరువులు,ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు.పని నిమిత్తం హైదరాబాద్ వెళ్ళిన దుర్గప్రసాద్,తిరిగి ఉదయం స్వగ్రామానికి బయలుదేరాడు.ఉదయం 5:25 నుంచి 5:30 గంటల మధ్యలో షామీర్‌పేట వద్దకు రాగానే నడుపుతున్న ఎకో స్పోర్ట్ వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.మంటల తీవ్రతకు వాహనం లాక్ కావడంతో బయటకు రాలేక లోపలే చిక్కుకుపోయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మృతుడి స్వగ్రామం హసనపర్తి మండలం జాగిరి కాగా, తండ్రి ప్రభాకర్ ఆర్టీసీలో తనిఖీ వాహన చోదకుడిగా పనిచేసి విరమణ పొందారు.సోదరుడు సురేష్ వివాహం అనంతరం ఉద్యోగ రీత్యా యూకేలో స్థిరపడ్డాడు.చేతికి అందివచ్చిన కొడుకు అకాల మరణంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మోసం చేసి పెళ్లి చేసుకుందటూ భర్త భార్యపై ఫిర్యాదు

**పర్వతగిరి, నవంబర్ 24, (ప్రభాతవా**
తనకు సంబంధించిన వివరాలు దాచి తనను మోసం చేసి వివాహం చేశారంటూ భర్త భార్యపై ఫిర్యాదు చేసిన సంఘటన పర్వతగిరి మండలంలో నెలకొంది.పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన మట్టపల్లి దేవేందర్ రావును ఇందిరా అనే మహిళతో గత నెలలో వివాహం జరిగింది.భార్య ప్రవర్తనపై అనుమానం వచ్చిన భర్త ఇందిరను అడుగగా తనకు ఇంతకుముందు వివాహం జరిగిందని, ఒక పాప కూడా ఉందని,విడాకులు కూడా అయ్యాయని తెలిపింది.దీంతో నాకు ఏ వివరాలు తెలపకుండా వివాహం చేశారని భార్య ఇందిరపై,ఆమె తల్లిదండ్రులపై, మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులపై భర్త దేవేందర్ రావు ఫిర్యాదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## జీవో 46ని రద్దుచేయాలి.. స్థానికసంస్థల ఎన్నికలు వాయిదావేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 24 (ప్రభాతవార్త) :**
బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 42శాతం నుంచి 22శాతానికి తగ్గిస్తూ జారీ చేసిన జీవో 46ను వెంటనే రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ జీవో ప్రతులను చించివేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీలకు రావాల్సినటువంటి మూడువేల కోట్లనిధులు రావడానికి ఇంకా నాలుగు నెలల గడువు ఉన్నప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా ఎన్నికల్లోకి పోవడానికి కారణమేందో చెప్పాల్సిన అవసరం ఉందని, ఈ 46 జీవో బీసీలను రాజకీయంగా సమాధి చేయడానికి కాంగ్రెస్‌పార్టీ తీసుకవచ్చిన జీవో అని మండిపడ్డారు. బీసీలు వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా కార్పొరేషన్ చైర్మన్‌గా కావడం కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి అగ్రవర్ణ నాయకులు సహించలేక పోతున్నారని అందుకే వారి కుట్రలో భాగంగా ఈ 46జీవోను తీసుకొచ్చి బీసీల వెన్ను విరుస్తా ఉన్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండని బీసీలు నమ్మితే ఆ నమ్మకాన్ని వమ్ము చేసే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుకు పోతున్నారన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి వైఖరిని మార్చుకొని డిసెంబర్ ఫస్ట్ నుంచి జరుగుతున్నటువంటి శీతాకాల సమావేశంలో పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ జరిగే విధంగా తొమ్మిదో షెడ్యూల్లో 42శాతం రిజర్వేషన్ అమలుపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం పైన అఖిలపక్షంతో ముందుకెళ్లి పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సింది పోయి బీసీలకు ధర్మబద్ధంగా రావలసినటువంటి 42శాతం రిజర్వేషన్లు రాకుండా అడ్డుపడే ప్రయత్నం చేస్తే బీసీ సమాజం ఊరుకోబోదని, జరగబోయేటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ బీజెపి పార్టీలకు గుణపాఠం చెప్తారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు అన్వేష్, గణేష్, రాజశేఖర్, రాజేష్, అనిల్, సాయి వరుణ్, శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.



## ప్రజావాణీ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి..

-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్

-జిల్లా ప్రజావాణీలో 61 దరఖాస్తుల స్వీకరణ



**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు రక రకాల సమస్యలపై దరఖాస్తులు ఇస్తున్నారని స్వీకరించిన దరఖాస్తులు పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రజావాణి వరకు జీరో పెండింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ప్రజావాణి అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి, దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షిస్తానని తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణికి 61 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా వడ్డీలేని రుణాలు మంజూరు

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష ్యంగా ప్రభుత్వం ద్వారా వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు జిల్లాలో మొత్తం 6037 స్వయం సహాయక సంఘాలకు రూ.221.73 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మంగళవారం 6107 మహిళా సంఘాల సభ్యులకు 3.20.కోట్లు వడ్డీ లేని రుణాలు అందించనున్నారు. జిల్లా వ్యాప్తంగా మహిళా సంఘాలకు భారీ స్థాయిలో ఆర్థిక సహకారం అందించబడిందని కలెక్టర్ తెలిపారు. ఈ వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం మొగుళ్లపల్లి మండలకేంద్రంలోని ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసన




సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై రుణాల పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు. మహిళా సంఘ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి కార్యక్రమాలు, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చేసుకొని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమ ఏర్పాటు, సభ నిర్వహణ, మహిళల హాజరు తదితర అంశాలపై సంబంధిత అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు.

## కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం కీలకం..

-వ్యాసక్టమిపై అపోహలు వీడండి..

-కాటారం పిహెచ్‌సీలో అవగాహన సదస్సు

-ఆరోగ్యకరమైన కుటుంబానికి కుటుంబ నియంత్రణ అవసరం

-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక పిలుపు

**కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వ్యాసక్టమిపై అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవం సందర్భంగా స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా స్థానిక వైద్యాధికారుణీ డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన, సంతోషకరమైన కుటుంబం పురుషుల భాగస్వామ్యం తోనే ఈ కల నిజమవుతుందన్నారు. కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతి పురుషులకు కుట్టుకోతలేని, వ్యాసక్టమి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సులువైనదని, సురక్షితమైనదని, భర్తగా మీ బాధ్యత కేవలం ఐదు నిమిషాలలో ఈ ఆపరేషన్ చేయబడుతుందన్నారు. అపోహలు వీడి ఈ ఆపరేషన్ వలన శరీర పటుత్వానికి గాని, దాంపత్య జీవితానికి గాని ఎలాంటి ఆటంకము కలగదన్నారు. స్త్రీలకు టూబెక్టమే ఆపరేషన్ కలదని,



కుటుంబ నియంత్రణలో తాత్కాలిక పద్ధతులు కూడా కలవని, నిరోద్ కండోమ్స్, అంతర ఇంజక్షన్, కాపర్టీ ఛాయా మాత్రలు, మాల వినోటి మాత్రలు ఈజీ పిల్స్ తాత్కాలిక పద్ధతులన్నారు. తేదీ 21.11.2025 నుండి 4.12.2025 వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వంద పడకల ఆసుపత్రిలో ఉచితముగా పురుషులకు వ్యాసక్టమి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. కావున అర్హులైన దంపతులు ఈ సేవలను వినియోగించుకోవాలని స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, మహిళా హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటారం డివిజన్‌లో బిసీలకు తీవ్ర అన్యాయం

-కాంగ్రెస్ ప్రభుత్వం బిసీల రిజర్వేషన్‌లను తగ్గించింది

-బిసీలకు న్యాయం చేయకుంటే జనరల్ స్థానాల్లో మద్దతు ఇవ్వాలి

-తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

**కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త** కాటారం డివిజన్‌లోని ఐదు మండలాల్లో జరగబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు



తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఖండించారు.రవి పటేల్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక, ప్రస్తుతం గతంలో ఉన్న 24% రిజర్వేషన్ కూడా అమలు చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పలిమెల మండలం ఒక్క గ్రామంలో కూడా బీసీ రిజర్వేషన్ లేదని, మహాదేవపూర్ మండలంలో ఒక్క గ్రామంలో కూడా లేదని, మహబూబ్‌నగర్ గ్రామంలో కూడా లేదని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొత్తం చూసినా, బీసీల పాత రిజర్వేషన్ మేరకూ న్యాయం జరగలేదని, జనరల్ స్థానాలు పెంచి కాంగ్రెస్‌కు అనుకూల అభ్యర్థుల కోసం రిజర్వేషన్లు మార్చేశారని ఆయన ఆరోపించారు. తక్షణమే జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఈ విషయంలో చర్యలు తీసుకుని, బీసీలకు వారి ప్రజాభ్యర్థిత్వం మేరకు రిజర్వేషన్ కల్పించాలని పార్టీ డిమాండ్ చేసింది. ప్రవీణ్ పటేల్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు వరసగా బీసీలకు అన్యాయం చేస్తున్నందున, ఇకపై ఏ జనరల్ స్థానంలో పోటీ చేసినా బీసీ అభ్యర్థులకు బలంగా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం జిల్లా నాయకులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నూతన జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం

**కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన బట్టు కరుణాకర్ నూతన డీసీసీ అధ్యక్షులుగా నియామకం అయినా సందర్భంగా కాటారం మండలకేంద్రానికి చెందిన నాయకులు జిల్లా కేంద్రంలోని స్థానిక ఐన్‌టీయుసీ కార్యాలయంలో కరుణాకర్‌ని ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంగోతు సుగుణ మాట్లాడుతూ..ముందుగా కొత్తగా డీసీసీ అధ్యక్షులుగా నియామకం అయిన బట్టు కరుణాకర్‌కీ శుభాకాంక్షలు తెలుపారు. మాదిగ సామజిక వర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడికి డీసీసీ అధ్యక్షులుగా నియమించినందుకు అధిష్టానంకీ ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్తులో కరుణాకర్ మరిన్ని పదవులు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ కుంభం రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల తిరుపతి రెడ్డి, మంత్రి నరేష్, గోమాస మధు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర తనిఖీ కేంద్రాన్ని ప్రారంభించిన డిసిఎస్ఓ

**మహదేవపూర్, నవంబర్ 24, ప్రభాతవార్త**




ఖరీఫ్ ధాన్యం సేకరణను దృష్టిలో ఉంచుకొని మహాదేవపూర్ మండలం కన్నెపల్లెలో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని సోమవారం జిల్లా పౌర సరఫరా అధికారి కిరణ్ కుమార్ (డిసీఎస్ఓ) ప్రారంభించారు. అదేవిధంగా ఆర్ఐలు సురేందర్ రెడ్డి (సివిల్ సప్లై), రఘు, జీపీఓ శ్యామ్ హాజరయ్యారు. మహారాష్ట్ర నుండి ధాన్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారుల బృందాలు సంయుక్తంగా రెండు షిఫ్టులుగా 24/7 విధుల్లో ఉంటూ ఈ తనిఖీ కేంద్రం ద్వారా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహదేవపూర్ తహశీల్దార్ రామారావు, మండల వ్యవసాయ అధికారిణీ సుప్రజ్యోతి, సివిల్ సప్లై విభాగం డిఎం రాములు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి పాల్గొన్నారు.

## మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ..

**కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త**



కాటారం జీపి ఆదర్శ జ్యోతి, సూర్య జ్యోతి, నాగజ్యోతి విఓలు మహిళలకు ఇందిరమ్మ చీరలను సోమవారం పంపిణీ చేసినట్లు ఐకేపి ఏపిఎం రవీందర్ తెలిపారు. అదేవిధంగా గంగారం గ్రామ పంచాయతీ కార్యాయంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, సీసీ శంకర్, విఓలు, విఓఏలు స్వర్ణ, భాగ్య, సంఘ సభ్యులు పాల్గొని చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

## మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

ఇలాంటి వివక్షత లేకుండా అన్ని వర్గాల మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా గోపాల్ నాయక్ అన్నారు. మండలంలోని అక్కలచెడ గ్రామంలో వివో సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను స్థానిక నాయకులతో కలిసి సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులని చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కృషి చేస్తున్నారని మహిళలకు వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు సౌకర్యం 500 లకే గ్యాస్ సౌకర్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిప్పని చేరాలు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని, రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్ననాయక్, నాయకులు బాధవత్ వీరు నాయక్, ముత్యం భద్రయ్య, బోనగిరి స్వామి, మాలోత్ బీమా నాయక్, బాలు నాయక్, బాలాజీ నాయక్, ఈర్ల అనూష, శ్రీను, భూక్య రవి, భూక్య రాజేందర్, వివో అధ్యక్షురాలు ముత్యం సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార

దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కక్కెర్ల రజిని కుమార్ తండ్రి సీనియర్ నాయకులు ఆరెల్లి దిలీప్ మామ కక్కెర్ల సారయ్య గౌడ్ మాజీ కారోబార్ ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పులువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుండెకారి రవికుమార్, బైగాని రఘు రాం ప్రసాద్, కక్కెర్ల ప్రమోద్, ఎండీ అక్బర్ నాయకులు, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సాంస్కృతిక సంబరాలు



దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలల యొక్క జిల్లా స్థాయి సాంస్కృతిక సంబరాల కార్యక్రమంను గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర 18 గురుకుల పాఠశాల నుండి 250 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సాంస్కృతిక సంబరంలో తెలుగు వ్యాసరచన, ఉపన్యాసం, డిబేట్, మిమిక్రీ లను నిర్వహించి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఒడెల మల్లయ్య వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లు వెంకటేశ్వర్లు, శ్రీలత, రాజేశ్వరి లు, న్యాయ నిర్ణేతలుగా వివిధ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షురాలిని కలసిన లెనిన్‌బాబు

మహబూబాబాద్ టౌన్, నవంబర్24, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలుగా నియామకం అయిన ఉమామురళినాయక్‌ను సోమవారం నవయుగ యూత్‌క్లబ్ అధ్యక్షుడు వంకాయల పాటి లెనిన్‌బాబు ఆధ్వ ర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట యూత్ సభ్యులు ఉన్నారు.

## బాధ్యతలు చేపట్టిన సొసైటీ పాలకవర్గం



చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం సోమవారం తిరిగి మరోసారి బాధ్యతలు చేపట్టింది. సొసైటీల పాస్ వర్గాన్ని ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించగా అందులో చెన్నారావుపేట సొసైటీ అవకాశం ఇవ్వక సొసైటీకి ప్రభుత్వం పర్సన్ ఇంచార్జి నియమించింది అప్పటి వరకు ఉన్న పాలకవర్గం కోర్టును ఆశ్రయించింది. దీంతో యధావిధిగా పాత పాలకవర్గానికి అవకాశం కల్పిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో సొసైటీ చైర్మన్‌గా మరోసారి చింతగింది వంశీ తోపాటు పాలకవర్గం బాధ్యతలు చేపట్టారు. అనంతరం సొసైటీ చైర్మన్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మజ్జిగ రాంబాబు, జిన్నుతుల రమాదేవి, జంగిలి రాజు, పూలు శంకర్, కోమల సరిత, మంజుల, గోపి, సొసైటీ సీఈఓ రవి, సిబ్బంది ఉన్నారు.

## పుట్టిన ప్రతి శిశువుకు మురిపాలు పట్టించాలి



దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త

పుట్టిన ప్రతి శిశువుకు మురిపాలు తాగించాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బిపి షుగర్ రక్తపోత పరీక్షలు చేశారు. అనంతరం మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్స్ సబిత, జ్యోతి, ఎల్లి స్వప్న, హెచ్ వి సంధ్యారాణి, ఏఎన్ఎంలు రజిత, సునిత, ప్రభావతి, విజయలక్ష్మి, బుజ్జమ్మ, కోమల, ఆశా కార్యకర్తలు సరళ, శ్రీమాత, జయశ్రీ, సునీత, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, తదితరులు పాల్గొన్నారు.

## -కాళేశ్వరంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



మహదేవపూర్, నవంబర్ 24, ప్రభాతవార్త

మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు అన్నారు. సోమవారం జిల్లాలోని మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, మాజీ ఎంపిపిలు రానిబాయ్, బండెల సత్తెమ్మ, సీనియర్ నాయకులు గండేసిరి సత్యనారాయణ గారు, ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాపు, విఓ అధ్యక్షురాలు సుంకరి లక్ష్మి, పార్వతి, విఓఎలు, ఏపిఎం రాజన్న, పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ, సీసీ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా బండి శ్రీనివాస్

భూపాలపల్లి టౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త



గ్రామపాలన అధికారుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా భూపాలపల్లి మండలంలోని జంగేడు గ్రామ పాలన అధికారి బండి శ్రీనివాస్ ఎన్నికైనారు. ఆదివారం హైదరాబాద్‌లో ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిపిఓల రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బండి శ్రీనివాస్‌ను రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిపిఓల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, కో-చైర్మన్ రామకృష్ణ, అధ్యక్షులు ఉపేందర్ రావులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక...



మహదేవపూర్, నవంబర్ 24, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాళేశ్వరం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రామగుండం రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా షేక్ వలి హైదర్, ప్రధాన కార్యదర్శిగా రేవెల్లి నాగరాజు, ఉపాధ్యక్షులుగా కీర్తి శ్రావణ్, నాగుల సంతోష్, సంయుక్త కార్యదర్శులుగా ఇనుముల సంతోష్, షేక్ దిన్, కోశాధికారిగా కోల మహేష్, ముఖ్య సలహాదారులుగా ఎండి వలితో పాటు కార్యవర్గ సభ్యులుగా వేల్పుల వెంకటేష్, కామిడీ భాస్కర్ రెడ్డి, ఆరుట్ల భాస్కర్ శర్మ, ఆరవెల్లి సంపత్, పానేం సంతోష్, నీలం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి..



మహదేవపూర్, నవంబర్ 24, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలకేంద్రంలోని ఇసుక క్వారీల వద్ద ఎస్సై సాయి శశాంక్ లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి శశాంక్ మాట్లాడుతూ. డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అన్నారు. అతివేగంగా వాహనాలను నడుపుతూ ప్రాణాలు తీసుకోవద్దని డ్రైవర్లకు సూచించారు. ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకుని వాహనాలు నడపాలని కోరారు. నియమాలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## వరిపంట పరిశీలన

గార్ల, నవంబర్24, ప్రభాతవార్త:

గార్ల రెవెన్యూ పరిధిలో వ్యవసాయ శాఖ, కెవికె మల్యాల శాస్త్రవేత్తలు వరి పంట క్షేత్ర సందర్శన చేపట్టి రాబోయే యాసంగి పంటలకు పలు సూచనలు చేశారు. వరి పంట రకాలైన కెఎన్ఎం1638, కెఎన్ఎం7715, డబ్ల్యూజిఎల్ 1246 రకాలను 120నుండి 125కాల పరిమితి రకాలను ఎంచుకొని మేలైన రకాలను ఎంచుకొని యాజమాన్య పద్ధతులు సకాలంలో పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధ్యమవుతాయన్నారు. వరి విత్తనాలకు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని, నీలి నారుమడికి 1కేజీ విత్తనానికి 1గ్రాం బావిస్టిన్‌తో కలిపి విత్తనాలను శుద్ధి చేసుకోవాలని తద్వారా విత్తనాల ద్వారా వ్యాప్తి చెందే అగ్గి తెగులును సమర్థంగా అరికట్టవచ్చుని, ఆఖరు దుక్కిలో 20కేజీల జింక్ సల్ఫేట్‌ను కాంప్లెక్స్ ఎరువులతో కలపకుండా విడిగా వేసుకోవాలని తద్వారా జింక్, ఇతర పోషకాలను వినియోగించుకునేలా జింక్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ క్షేత్ర సందర్శనలో కేవికే మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్, శాస్త్రవేత్తలు క్రాంతికుమార్, సుహాసిని, ఏవో రామారావు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట

### భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్

### ఇందిరమ్మ చీరల పంపిణి

**వెంకటాపురం,ప్రభాత వార్త** మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజాపాలన అందిస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అన్నారు. వెంకటాపురం(నూగూరు) ఐసిడిఎస్ భవనం నందు ఇందిరమ్మ మహిళా శక్తీ చీరల పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. మహిళలందరికీ ఇందిర మ్మ చీరలు అందించి వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియచేసారు. మహిళల ఆత్మగౌరవాణి పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న అన్నారు మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. 18 ఏళ్ల నిండిన మహిళలకు మహిళాశక్తి పేరుతో ఇంద్రమ్మ చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు . మహిళల సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసు కుంటుందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరిగేలా



పరివేక్షణ చేయాలని ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు అధికారులు సూచించారు ఈ కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు,డి ఆర్ డి ఓ పిడి శ్రీనివాస్ రావు, ఎం పీ డివో రాజేంద్రప్రసాద్, ఐసిడిఎస్ సిబ్బందిమహిళా సంఘాలు, వెంకటాపురం సిఐ ముత్యం రమేష్, ఎస్సై తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్,పి ఏ సి ఎస్ చైర్మెన్ చిడెం మోహన్ రావ్,మన్యం సునీల్,చిడెం శివ,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ముర్రవానిగూడెం ఇసుక క్వారీ నిర్వహణకు సహకరించండి..

### ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కు వినతిపత్రం అందించిన ఆదివాసీ సంఘాలు ,ఇసుక సహకార సంఘాలు..



**వెంకటాపురం, ప్రభాత వార్త** ఆదివాసీల హక్కులను కాలరాస్తూ వలస గిరిజనేతరులు ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆరోపించారు. సోమవారం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వాజేడు, వెంకటాపురం మండలాల గిరిజన మహిళా సహకార ఇసుక సంఘాలు భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు ని వెంకటాపురం రెవిన్యూ గెస్ట్ హౌస్ లో కలిసి మెమో రాండం అందజేశారు. పెసా చట్టం ద్వారా ఆదివాసీలకు సంక్ర మించిన స్వయం ఉపాధి ని కోళ్లగొట్టేందుకు గిరిజనేతరులు అనేక ఆటంకాలు కలిగిస్తున్నారు అని ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి, పూనెం సాయి, పర్శిక సతీష్, వాసం నాగరాజు, కుచ్చింటి చిరంజీవి, తాటి లక్ష్మణ్, కుంజ మహేష్ ఎమ్మెల్యే కు వివరించారు. అబ్బాయిగూడెం ఇసుక క్వారీ లో ఉపాధి కల్పించాలని ముర్రవానిగూడెం గిరిజనేతరులు క్వారీ నిర్వహణ పనులను అడ్డుకుంటున్నారని తెలిపారు. ఆదివాసీ మహిళల పైన గిరిజనేతరులు దాడులు చేస్తున్నారని దాడికి పాల్పడ్డ వారి పైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ని కోరినారు. పెసా చట్టం ఆదివాసీలకు స్వయం ఉపాధి హక్కును కల్పించిందని తెలిపారు. గిరిజనేతరులు ఆదివాసీల ఉపాధిని దెబ్బ తీయాలని చూస్తున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు గిరిజనేతరుల పక్షాన పని చేస్తూ ఆదివాసీల కు అండగా నిలబడం లేదని అన్నారు. 2022 నుండి నేటివరకు 500 కోట్ల రూపాయల బిల్లులు గిరిజన సొసైటీ లకు చెల్లించాల్సి ఉందని కానీ ప్రభుత్వం రూపాయి కూడా చెల్లించలేదని అన్నారు. లారీలకు పట్టాలు కట్టడం ద్వారానే ఆదివాసీలు కొంతమేరకు ఉపాధి పొందుతున్నట్లు వివరించారు. గిరిజన మహిళలకు, క్వారీ నిర్వహణకు రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ని కోరినారు. కార్యక్రమం లో ముర్రం రామలక్ష్మి, ముర్రం రాజేష్,పద్మ, చిలకమ్మ, తదితరులు పాల్గొన్నారు..

# భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### ములుగు జిల్లా లో భారీ బహిరంగ ర్యాలీ కరపత్రాలు ఆవిష్కరణ

### భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు

**వెంకటాపురం,ప్రభాత వార్త.** నవంబర్ 26 భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ ర్యాలీని సభను జయప్రదం చేయాలని, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు తిప్పిన పల్లి రాంబాబు, వేల్పుల రామ్ కుమార్ పిలుపునివ్వడం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలో దళిత మహిళపై జరిగిన అత్యాచారాన్ని ఖండించకుండా అరెస్టులు చేయకుండా హత్యాచారం చేసిన అతనికి పూలమాల తో సత్కరించడం రాజ్యాం గాన్ని హేళన చేయడమే అని విమర్శించారు.సుప్రీం కోర్ట్ సి జే గవాయి పై బూటు తో జరిగిన దాడి రాజ్యాంగ ఉల్లంఘన అని మండి పడ్డారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని



తెలియజేశారు. రాజ్యాంగాన్ని. రక్షించుకోవాల్సిన బాధ్యత యావత్ భారత దేశ ప్రజలందరి పైనవుందని, నవంబర్ 26 భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ రోజున ములుగు జిల్లాలో జరిగే భారీ బహిరంగ ర్యాలీని పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాదిగ జాగృతి జిల్లా నాయకులు వేల్పుల రామ్ కుమార్,తిప్పనపల్లి రాంబాబు,వేల్పుల.వినోద్,చిరంజీవి,బట్టఏసు,గావిడిరాంబాబు, పాల్గొన్నారు.

# కన్నాయిగూడెంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

### ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

కన్నాయిగూడెం మండలంలోని రైతు వేదికలో సోమవారం మండల పరిధిలోని మహిళా సంఘాలకు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.అనంతరం కన్నాయిగూడెం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 102 సంఘాలకు 6 కోట్ల 47 లక్షల 55 వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. కన్నాయిగూడెం మండల పరిధిలోని 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు.ఈ కార్య క్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ రావు,మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపి డి ఓ, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చీరలు అందించడం నా అదృష్టం.

**మంగపేట నవంబర్24, ప్రభాతవార్త.** తెలంగాణలోని పేద మహిళలకు చీరలు అందించడం నా అదృష్టంగా భావిస్తున్నా అని అన్నారు. సోమవారం మంగపేట మండలంలోని గంపోని గూడెంలోని రైతు వేదికలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.అనంతరం మంగపేట మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 419 సంఘాలకు 32 కోట్ల 72 లక్షల 50 వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు.అనంతరం మంగపేట మండల పరిధిలోని 55 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం మంగపేట లోని కస్తూరీభాయి మహిళా మండలి వృద్ధాశ్రమం లోని వృద్ధులకు మంత్రి సీతక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. లతో కలిసి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఏ పి ఓ వసంత రావు, తహసిల్దార్, ఎంపి డి ఓ, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ ,షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# ప్రజావాణి కి ధరఖాస్తుల వెల్లువ

### ధరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశాలు.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజావాణి నిర్వహించారు. ప్రజా వాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్క రించారు. మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయి.భూ సమస్యలు 17, గృహ నిర్మాణ శాఖకు 11, పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 03, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# మంగపేట వృద్ధాశ్రమం పునరుద్ధరణ

**మంగపేట నవంబర్24, ప్రభాతవార్త.** మంగపేట మండల కేంద్రంలో ఉన్న వృద్ధాశ్రమం పునరుద్ధరణ పనులను పూర్తీ కావడంతో సీతక్క దానిని సందర్శించారు.రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా మంగపేట మండలంలో కస్తూరి బాయి మహిళా మండలి వృద్ధాశ్రమం పునరుద్ధరణను ప్రారంభించారు.ఐటీడీఏ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా, ఐటీడీఏ సహకారంతో చేపట్టిన జిఐ షీట్ల పైకప్పుతో కూడిన జిఐ షీట్ల సివిల్ పనుల పునరుద్ధరణ, సీసి ప్లాట్‌ఫారమ్, సైడ్ డ్రెయిన్లు మరియు ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, టాయిలెట్ తలుపులు, డైనింగ్ ప్లాట్‌ఫారమ్, వాల్ ప్యాచ్ వర్క్ ప్లాస్టరింగ్ మొదలైన మోలిక సదుపాయాలను ఈ పునరుద్ధరణ ద్వారా ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క వృద్ధాశ్రమ సభ్యులతో సంభాషించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క వృద్ధులకు చీరలు, బట్టలు, పండ్లను కూడా పంపిణీ చేశారు. వృద్ధాశ్రమ సభ్యుల సురక్షితంగా ఉండటానికి కీలకమైన మోలిక సదుపాయాలను ఐటీడీఏ, డీడబ్ల్యూఓ, స్టేట్ బ్యాంక్‌ల సంయుక్త కృషి చేశారు.అంతే కాకుండా, వర్షాకాల సంబంధిత సమస్యలను నివారించడానికి ప్లాట్ క్లియరింగ్, డ్రెయిన్ నిర్మాణం మరియు పైకప్పు లీకేజీని కూడా తనిఖీ చేశారు.కుటుంబాలు విడిచిపెట్టిన సీనియర్ సిటిజన్లు లేదా కుటుంబాలు లేనివారు వృద్ధాశ్రమంలో నివసించే వారి శ్రేయస్సు మరియు అనుకూలమైన వాతావరణంలో ఉండటానికి వీలుగా గీజర్లు, లైట్లు, ఫ్రిజ్, కూలర్లు, పరుపులు, బెడ్‌షీట్‌లను కూడా కొనుగోలు చేస్తున్నారు.ఐటీడీఏ ఏటూరు నాగారం కార్యాలయం వైద్య సిబ్బంది తరచుగా వైద్య శిబిరాలను నిర్వ హిస్తోంది, పరీక్షల కోసం నమూనాలు తీసుకుంటోంది మరియు వ్యక్తుల ఆరోగ్య పరిస్థితి మరియు వారికి ఇవ్వబడుతున్న మందులను ఎప్పటికప్పుడు సేకరిస్తోంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, సీ డిపిఓ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఓడి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డిప్యూటీ తహశీల్దార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ అసిస్టెంట్ రాము, పాల్గొన్నారు.

# మహిళ సాధికారకే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**ప్రభాతవార్త వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అండగా నిలుస్తుందని మహిళా సాధికారితే ప్రభుత్వ లక్ష్యమని మహిళలను లక్ష అధికారులను చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడం మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేయడం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టి గ్రామ సంఘాల ద్వారా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తదనంతరం మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. మండలంలోని స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా 12 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మండల సమైక్యకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సును మంజూరు చేసిందని దీని ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ కలెక్టర్ సంపత్ రావు,డి ఆర్ డి ఓ పిడి శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంబాబు, ఎం పీ ఓ శ్రీకాంత్, ఏపీఎం సతీష్ , సీసీ లు మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, వెంకటాపురం సిఐ ముత్యం రమేష్, ఎస్సైలు సతీష్, తిరుపతిరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కారం పావని తదితరులు పాల్గొన్నారు

## మహిళా ఉన్నతి తెలంగాణ రాష్ట్ర ప్రగతి

### మహిళా సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి సీతక్క



**ప్రభాతవార్త ఏటూరు నాగారం నవంబర్ 24:** మహిళా ఉన్నతి తెలంగాణ రాష్ట్ర ప్రగతి అని ,మహిళా సంఘాలు రుణాలను సద్వినియోగం చేసు కోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ( సీతక్క )అన్నారు.ఏటూరు నాగారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ నందు సోమవారం మండల పరిధి లోని మహిళా సంఘాలకు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.అనంతరం ఏటూరు నాగారం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 152 సంఘాలకు 9 కోట్ల 50 లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కులను మరియు మండల పరిధిలోని 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి సీతక్క లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులనుచేయడమే లక్ష ్యంగా ముందుకు సాగుతుందని మహిళలు వ్యాపార రంగంలో రాణించడానికి వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపి డి ఓ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ ర్స వడ్లవెంకన్న మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్, మాజీ జెడ్పి కోఆప్షన్స్ సభ్యురాలు వలియాబీ సలీం, శివాలయం కమిటీ చైర్మన్ మదు గురిప్రసాద్, సర్వ అచ్యుత్ కుమార్, ముక్కెరలయ్య, వావిలాల చిన్న ఎల్లయ్య, ఖలీల్ ఖాన్, కట్కూరి రాధిక మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ ్మ/షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పసర గ్రామ అభివృద్ధి సిపిఎం తోనే

### సిపిఎం పసర సర్పంచ్ అభ్యర్థి రాజేష్ దేవేంద్ర ఖరారు

### సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి



**గోవిందరావుపేట, ప్రభాతవార్త** నిరంతరం ప్రజలతో జీవించే ప్రజా నాయకుడు పసర సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి గొంది రాజేష్ దేవేంద్ర లను పసర గ్రామ ప్రజలు ఆదరించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం పార్టీ పసర గ్రామ విస్తృత స్థాయి సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ సిపిఎం పార్టీ తరపున పసర గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా గొంది రాజేష్ దేవేంద్ర లను ప్రకటించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించిందని ఆయన తెలిపారు. పసర గ్రామంలో గత 40 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడిందని ఆయన తెలిపారు. గత 30 సంవత్సరాలు సిపిఎం పార్టీ సర్పంచిగా గెలిచి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పాటుపడడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలో ప్రజల ఐక్యతను కాపాడిందని రైతులు కూలీల పక్షాన నిలబడిందని అన్నారు.నిరుపేదలకు ఇంటి స్థలాలు కావాలని,రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని,అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు.గత ఐదు సంవత్సరాల కాంగ్రెస్ గ్రామపంచాయతీ పాలన పూర్తి అవినీతిమయం అయిందని పంచాయతీ నిధులు దుర్వినియోగమయ్యాయని ఆయన ఆరోపించారు. గ్రామ అభివృద్ధి కుంటుబడిందని పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్వీర్యం అయిందని వాటర్ ప్లాంట్ మూసివేశారని అన్నారు.గ్రామంలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ నాయకులు ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి పర్సంటేజ్ ల కోసం పాకలాడుతున్నారని ఆరోపించారు. సిపిఎం పాలన ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటుందని ప్రజలకు ఏ కష్టం వచ్చినా సిపిఎం సర్పంచులు అందుబాటులో ఉంటారని అన్నారు. కాంగ్రెస్కు మరోసారి అధికారం అప్పజెప్తే గ్రామ అభివృద్ధి మరో 20 సంవత్సరాలు కుంటుపడుతుందని అన్నారు. సిపిఎం పార్టీ అభ్యర్థి రాజేష్ దేవేంద్రను గెలిపించడం ద్వారా గ్రామ ప్రజలు తమ హక్కులు సాధించు కోవచ్చని పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెనుక కొట్టవచ్చని తెలిపారు. గ్రామంలో ప్రజల మధ్య సామరస్య ధోరణి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి ,పొదిల్ల చిట్టిబాబు జిల్లా కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, తీగల ఆగిరెడ్డి ,మండల కమిటీ సభ్యులు అంబాల మురళి , క్యాతం సూర్య నారాయణ, ముమ్మడి ఉపేంద్ర చారి,గ్రామ కమిటీ సభ్యులు రెడ్డి పురుషోత్తం రెడ్డి ,జుట్టబోయిన రమేష్,కందుల రాజేశ్వరి,మంచాల కవిత, శ్రీ రామోజు సువర్ణ ,యానాల ధర్మారెడ్డి, సప్పిడి ఆదిరెడ్డి,పల్లపు రాజు, బుర్ర శ్రీనివాస్,మన్సొజు బ్రహ్మాచారి, ఐలయ్య,పాయం శారద, మచ్చ సువర్ణ, సంకినేని రాజేశ్వరి, చిన్నపల్లి అశోక్, కొమ్ము రాజు సరళ, సులోచన, బ్రహ్మాచారి, ఎండి సిరాజ్,కళ్లెం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**గోవిందరావుపేట ప్రభాతవార్త** .మండల కేంద్రంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఈ చీరలను క్రమశిక్షణకు మారుపేరుగా యూనిఫామ్ గా అందిస్తున్నామని అన్నారు. ప్రతి మహిళకు చీర అందే విధంగా మహిళా సంఘాల సమాఖ్య ద్వారా పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఇందిరా గాంధీ భారత ప్రధానిగా మహిళలోకానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఇందిరమ్మ చీరలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పంపిణీ సక్రమంగా జరగాలని సూచించారు.




## వందేమాతర గేయం సామూహిక గీతాలాపన

ప్రభాతవార్త ఏటూరునాగారం నవంబర్ 24:



వందేమాతరం 150 వ వార్షికోత్సవం సందర్భంగావందేమాతర గేయం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్నిమండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు సందర్భంగా పాఠశాల విద్యార్థులు బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని వందేమాతర గేయం గీతాలాపన చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ములుగు అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ 1875లో బంకిం చంద్ర ఛటర్జీ రచించిన "వందేమాతరం" గేయాన్ని స్మరించుకుంటూ జరుపుకుంటున్న జాతీయ కార్య క్రమం అని. ఈ వార్షికోత్సవాన్ని ఒక సంవత్సరం పాటు దేశవ ్యాప్తంగా కార్యక్రమాలు ప్రభుత్వ నిర్వహిస్తుందని ఆయన అన్నారు. వందేమాతరం" దేశభక్తి స్ఫూర్తిని, స్వాతంత్ర్య పోరాటంలో దాని పాత్రను జరుపుకోవడానికి ఇది ఒక జాతీయ స్మారక కార్యక్రమం అనినవంబర్ 2025లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించారన్నారు. ఈ గేయం కేవలం ఒక పాట మాత్రమే కాదు, అది దేశభక్తికి, స్వాతంత్ర్య పోరాటంలో సమరయోధుల నినాదానికి ప్రతీక అని ప్రధాని పేర్కొన్నారన్నరూ"వందేమాతరం" మొదటిసారిగా 1882లో బంకిం చంద్ర ఛటర్జీ రచించిన నవల "ఆనంద మఠం"లో ప్రచురించబడిందనీ,1950లో భారత జాతీయ గీతంగా అధికారికంగా స్వీకరించబడిందన్నారూ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్స్ యాప సీతయ్య, అజ్మీర కృష్ణవేణి నాయక్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భుక్య జవహర్ లాల్ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు సరూప రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్కుల కృష్ణకర్ ,లింగంపల్లి శ్రీనివాస్ జిల్లా కార్యదర్శిలు మండల లవన్, ఇక మహాలక్ష్మి ్మ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ జిల్లా కౌన్సిల్ నెంబర్స్ గద్దల హరిబాబు, సల్ల రాంకి, రెడ్డి శ్రీను మంగపేట మండల అధ్యక్షుడు రావుల జానకిరావు మండల స్థానిక ఎన్నికల కన్వీనర్ గాడి చర్ల రాజశేఖర్ మండల ఉపాధ్యక్షులు దుర్గం దుర్గారావు మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎలుక పెల్లి శ్రీను మండల ప్రధాన కార్యదర్శి బుల్లి కొండ సాంబయ్య మండల సీనియర్ నాయకులు ఎర్రం గాని వీరన్ కుమార్ బడే జగన్ మోహన్ కార్యదర్శి గుండారపు రోహిత్ కుమార్ బూత్ అధ్యక్షులు ఇస్లావత్ లక్ష ్మణ్ ఉత్ ప్రధాన కార్యదర్శి హరిబాబు తోలం శంకర్ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## కమలాపురం గ్రామ అభివృద్ధికి బారీగా నిధులు.

**మంగపేట నవంబర్24, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని కమలాపురంలో గ్రామ అభివృద్ధి కోసం రూపాయలు కోటి అయిదు లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ సోమవారం బస్టాండ్ సమీపంలో ఉన్న రోడ్డు పనులకు కొబ్బరికాయ కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎన్ని నిధులు ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు సీతక్క.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, చింతా పున్నారావు, పెద్ది నరసింహారావు, తూటి భగవాన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బేవర, సత్యనారాణ, మహిళా అధ్యక్షురాలు శైలజారెడ్డి, నిమ్మల రాంబాబు, మేడిపల్లి వెంకటేశ్వర్లు, బట్టరుశెట్టి గౌతం తదితర ,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు రెండు పేర్లతో ఒక స్కూల్ నడపొచ్చా ?

### చర్యలు తీసుకోరా? రెడ్డి కాలనీలో వికాస్ మరియు మాస్టర్ జి పేర్లతో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలని తక్షణసీజ్ చేయాలి వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

*నవంబర్ 24, ప్రభాతవార్త,*

హన్మకొండ టౌన్ :సోమవారం వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కి రెండు పేర్లతో ఒకే పాఠశాలను నిర్వహిస్తున్నారని సమాచారం ఇవ్వడం జరిగింది అని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులకు ఒక ప్రకటనలో తెలియజేశారు. స్పందించిన ఎంఈఓ, ఎం ఈ ఓ సి ఆర్ పి నీ రెండు పేర్లతో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు ఇన్స్పెక్షన్ చేసి రెండు పేర్లతో పాఠశాల నడుస్తున్నట్టుగా గుర్తించారు అని అన్నారు. ఆ పాఠశాల మీద చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సీఆర్పీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, నగరం నడిబొడ్డున రెండు పేర్లతో ప్రైవేట్ పాఠశాలను నిర్వహిస్తుంటే ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోలేదు అంటే ప్రభుత్వ యంత్రాంగం,, ప్రైవేట్




పాఠశాలలకు ఏ స్థాయిలో సహకరిస్తుందో అర్థమవుతుంది. తక్షణమే హనంకొండ లో అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే సీజ్ చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్ యు), గడ్డం నాగార్జున (ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్), ఎం. ఏ హకీమ్ నవీద్ (ఏ.ఐ.ఎస్.బి), బాష బోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), బి.నరసింహ రావు (పి.డి.ఎస్.యు), మంద శ్రీకాంత్ (ఎస్.ఎఫ్.ఐ), మాస్ సావిత్రి (ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్), రాచకొండ రంజిత్ (పి.డి.ఎస్.యు), శ్రీపతి వినయ్ (ఏఐఎస్ఎఫ్) జస్వంత్ (ఎస్ఎఫ్ఐ), పి.అనూష (పిడిఎస్.యు) తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

*పరకాల నవంబర్ 24 (ప్రభాత వార్త)*

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని పరకాలఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధి లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి నాణ్యతమైన సిసి రోడ్, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష ్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్



కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి ్మ గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి ్మ, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు,అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.నాయిని

*నవంబర్24 కాజిపేట్ మండలం(ప్రభాతవార్త)*

62 డివిజన్సోమిడిలోపలు,అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిఎమ్మెల్యే.నాయిని.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో ఆదర్శ నియోజవర్గంగా,తీర్చిదిద్దుతా,అభివృద్ధికి ప్రజలుస హకరించాలి.నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలనుచేపడుతున్నామని,రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ,ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున నగమేయర్,గుండు.సుధారాణి తో కలిసి 62 డివిజన్ సోమిడిలో సుమారు 1.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.గ్రామీణ



వాతారణంలో ఉన్న కాజీపేట ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ప్రధాన సమస్యలను గుర్తించి ఒక్కొక్క టిగాపరిష్కరిస్తున్నామని,జరుగుతున్న అభివృద్ధికి ప్రజలు తమ సహకారాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు జక్కుల.రవీందర్, సయ్యద్.విజయశ్రీ రాజాలిఇతర ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

## ప్రోహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*హసన్ పర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త*

.హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ ప్రాంగణంలో నూతనంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు సోమవారం ప్రారంభించాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఈ స్టేషన్ పరిధిలో కి వచ్చే ప్రాంతాలలో అక్రమ మద్యం, గుడుంబా, గంజాయి, ప్రభుత్వం నిషేధించబడిన మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించాలని ఎక్సైజ్ అధికారులకు సూచించాడు.హాసన్పర్తి టౌన్ లో ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటుకు చేసేందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు గార్లకు కృతజ్ఞతలు తెలిపాడు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాల్లోకి రావాలని, గంజాయి, మత్తుపదార్థాల వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని, యువత వాటికి దూరంగా ఉండాలని సూచించాడు. తాను అడిషనల్ డీసీపీ, నిజామాబాద్ సీపీగా ఉన్నప్పుడు ప్రత్యేక టీమ్స్ వేసి మత్తు పదార్థాల నివారణకు కృషి చేశామని చెప్పారు. మత్తు పదార్థాల నివారణకై ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంను ఏర్పాటు చేసిందని, ఎక్సైజ్ అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలని అన్నారు. హసన్ పర్తి సమీపంలో అనేక కళాశాలలు ఉన్నాయని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఎక్సైజ్ అధికారులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రగ్స్, మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలన్నాడు.

## డిసిసి అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*హసన్ పర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త.*

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన వరంగల్ జిల్లా కూడా చైర్మన్ ఇనుగల వెంకట్ రామిరెడ్డి ని హసన్ పర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి , శాలువాతో ఘనంగా సత్కరించి , శుభాకాంక్షలు తెలిపారు .హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి. వెంకట్ రామ్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడినే కలిసిన వారిలో హసన్ పర్తి పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, మడిపల్లి మాజీ సర్పంచ్ శ్రీరాములు, పెంబర్తి గ్రామ మాజీ సర్పంచ్ జోరిక పూల, అనంతసాగర్ మాజీ సర్పంచ్ బండ జీవన్ రెడ్డి , మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు బండ రత్నాకర్ రెడ్డి ,గొర్రె కిరణ్, బత్తిని స్వాతి లు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన అరూరి

*.నవంబర్24 కాజీపేట్ మండలం(ప్రభాతవార్త)*

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన,పైడిపాల.రవి,తల్లి, కమలమ్మ,అదే గ్రామానికి చెందిన,పైడిపాల.రాజు,తల్లి,కలమ్మ ఇటీవల మరణించగా సోమవారం రోజు వారి నివాసాలకు.వెళ్లి పరమర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి,భరోసా ఇచ్చారు.




## పరకాల మున్సిపల్ కమిషనర్ గా సోమిడీ అంజయ్య

పరకాల నవంబర్ 24 (ప్రభాత వార్త) పరకాల మున్సి పల్ కమిషనర్ గా సోమిడీ అంజయ్య సోమవారం మున్సి పల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సుష్మా స్థానంలో కమిషనర్ గా అంజయ్య నియమితులు కాగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ అంజయ్య కు నాయకులు, మున్సి పల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ, పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా గంజి వెంకట్ రెడ్డి జూనియర్ అకౌంట్ ఆఫీసర్ హర్షద్ సీనియర్ అకౌంటెంట్ శ్రీనివాసరావు అంజి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రోహిత్ నూతన కమిషనర్ ను సన్మానించారు.

## నూతన డీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

*పరకాల నవంబర్ 24 (ప్రభాత వార్త)*



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీనూతన అధ్యక్షుడిగా నియమితులైన కూడా చైర్మన్ ఇన గాల వెంకట్రాంరెడ్డి ని పరకాలపురపాలక సంఘం మాజీ చైర్మన్ సోద అనిత రామకృష్ణ కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడప గడపకు చేరేలా కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలే తన బలమని అన్నారు.హన్మకొండ జిల్లా ప్రజల సహకారంతో జరిగే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా తగరవేస్తామని తెలిపారు.డీసీసీ అధ్యక్షునిగా నియమించడం ఆనందదాయకంగా ఉందని, పార్టీలో నిజాయితీగా కష్టపడ్డ వ్యక్తులకి ఏనాటికైనా తగిన గుర్తింపు వస్తుందని ఇదే స్ఫూర్తిగా తీసుకొని యువత అందరూ ఉత్సాహంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ మాజీ కౌన్సి లర్ లు సమన్వయ కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు నాయకులు బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

## 62వ డివిజన్ లో పలు,అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*.నవంబర్24 కాజిపేట్ మండలం(ప్రభాతవార్త)*

కాజీపేట పట్టణం 62వ డివిజన్ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు,సోమిడి మంతుర్తి ఐలయ్య నగర్ కాలనీ లో,45 లక్షల విలువైన సిసి రోడ్స్ సైడ్ డ్రైన్స్ వాటర్ పైప్ లైన్స్ ప్రత్యేక నిధులతో పనులకు శంకుస్థాపన చేశారు.ముఖ్య అతిథులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి,జి.డ బ్ల్యూ.ఎం.సి,నగర మేయర్,గుండు.సుధారాణి, పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జక్కుల.రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, విజయశ్రీ రజాలి 63వ డివిజన్ కార్పొరేటర్,మంతుర్తి ఐలయ్య నగర్ కాలనీ అధ్యక్షులు మంతుర్తి తిరుపతి యాదవ్, సుంచు అశోక్, సీరిల్ లారెన్స్,భద్రకాళి దేవస్థానం డైరెక్టర్ పాలడుగుఆంజనేయులు,కుమ్మరి బాబురావు, మంతుర్తి బొంద్యాలు, లోకేష్,మంతుర్తికిరణ్,మామిడి .రాజయ్య,లిం గమూర్తి,రాజయ్య, బిక్షపతి,కుమ్మరి.నిల, శివరాం యాదవ్, భైరబోయినరమే ష్,అశోక్,ఉంద్రాటి.ం మేష్, జక్కుల.నవీన్, బొడ్డు.రామ్,కైత.ం ాజు,బొల్లెపెల్లి,శేఖర్,ఎం డి.రఫీ,ఐలయ్య,సుద ాకర్,కృష్ణవ ూర్తి,సమ్మయ్య,రఫీ,కిరణ్,దువ్వ.సందీప్,భరత్, రంగు.సుధీర్,రామ్ కి,రాకేష్ మహిళ,నాయకురాలు మంగమ్మ,రేణుక,ఎల్లమ్మ,రమ.అలాగే కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశా

# ప్రతి విద్యార్థిని పరీక్షించి ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా బి.సాంబశివరావు

వరంగల్ సిటీ నవంబర్ 24 ప్రభాతవా

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థిని పరీక్షి ంచి ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా బి.సాంబశివరావు అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైడిపల్లి పరిధిలోని బొల్లికుంట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాబి.సాంబశివరావు, కిషోర్ రక్ష హెల్త్ స్క్రీనింగ్ మెడికల్ క్యాంపులను పర్యవేక్షి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ క్యాంపులో ప్రతి విద్యార్థిని పరీక్షి ంచి ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే రోగ నిర్ధారణ చేసి సరియైన చికిత్సలు అందించాలాని అన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలకు అందుబాటులో లేని వాటి కొరకు ప్రభుత్వ ఉన్నత ఆసుపత్రి కి రెఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాతా శిశు సంరక్షణకు విద్యార్థిని విద్యార్థులకు వినూతనమైన పౌష్టిక ఆహార కార్యక్రమమును ప్రవేశపెట్టి అందించడం జరుగుతుందని అన్నారు. పోషక విలువలు ఉన్న ఆహార వస్తువులపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి దీనికోసం ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. వరంగల్ జిల్లాలో కిషోర్ రక్ష కార్యక్రమం ప్రవేశపెట్టి అన్ని పాఠశాలలలో వసతి గృహాలలోని విద్యార్థినీ విద్యార్థులను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా స్క్రీనింగ్ చేసి వ్యాధులను గుర్తించి తగు చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులలో రక్తహీనత లోపంతో ఎదుగుదల లేక వారిని గుత్తించి అందుబాటులో ఉన్న పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, ఆర్బిఎస్కె వైద్యాధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# టౌన్ ప్లానింగ్ అధికారుల నిరక్ష్యం పై నిరసన

### బాక్స్ డ్రైవ్ నిర్మాణ పనులు చేపట్టాలి

### దుర్వాసన,ముంపు నుండి పలు కాలనీలను కాపాడండి

### కార్పోరేటర్ మరుపల్లి రవి

వరంగల్ సిటి నవంబర్24 ప్రభాతవార్త

ఉప్పరోని కుంట వద్ద గల బాక్స్ డ్రైన్ నిర్మాణ పనుల విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిరక్ష ్యం వీడి నిర్మాణ పనులు చేపట్టాలని వరంగల్ కార్పొరేషన్ ముందు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.వెంటనే అధికారులు పూర్తి స్థాయిలో పనులు ప్రారంభించక పోతే మహానగర పాలక సంస్థను ముట్టడిస్తామని 4 0 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి హెచ్చరించినారు. సోమవారం రోజున మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ముందు కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మహానగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారుల నిరక్ష ్యం మూలంగా ఉర్సు ఉప్పరోని కుంట స్మశాన వాటిక మురుగు నీటితో మునిగి దహన సంస్కారాలు చేయలేని



పరిస్థితి నెలకొన్నదని అన్నారు.ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు దుర్వాసనతో అనారోగ్య పాలవుతున్నారన్నారు. మేయర్,కమిషనర్లు జోక్యం చేసుకొని సరైన రీతిలో మార్కింగ్ ఇప్పించి పనులు ప్రారంభం కావడానికి చొరవ తీసుకోవాలన్నారు.బాక్స్ డ్రైన్ నిర్మాణం విషయం పై టౌన్ ప్లానింగ్ అధికారుల నిరక్ష ్య వైఖరి పై పెద్ద ఎత్తున నినాదాలు చేసినారు. వెంటనే పోలీసు జోక్యంతో కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఇన్చార్జి సిపి రవీందర్ రాడేకర్,ఈ ఈ సంతోష్ కుమార్ లు దీక్ష విరమించమని కోరి వినతిపత్రం తీసుకొని మూడు రోజులలో స్థలాన్ని పరిశీలించి మార్కింగ్ ఇస్తామని తెలిపినారు.అనంతరం మేయర్ గుండు సుధారాణి కి వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించి టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులకు వీరి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాచర్ల దీన్ దయాల్ ఆవునూర్ కుమార్ స్వామి,బైరి నాగరాజు, పూజారి విజయ్,ఆవునూరి రామ్మూర్తి,చింతకింది రాజు,వనం కుమార్, కూరపాటి రాజన్ బాబు, పాపయ్య,కె డల ప్రసాద్, మరుపల్ల గౌతమ్,ఎలుగల మానస,నాంపల్లి అంజలి, కాసర్లపల్లి సరస్వతి,ప్రజలు పాల్గొన్నారు.





# కళాకారుల సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:

ముల్కనూరులో తెలంగాణ జానపద కళాకారుల సదస్సు పోస్టర్ ను జానపద కళాకారులు ఆవిష్కరించారు. సోమవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల అధ్యక్షురాలు తాళ్లపల్లి



సంధ్య, రాష్ట్రస్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్" హలో కళాకారులు !!చలో కరీంనగర్"పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 28న కరీంనగర్ కళాభారతిలో జరిగే తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ రాష్ట్ర సదస్సులు జరుగుతాయని అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ద్వారా కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బిసి ఇంటలెక్షన్ ఫోరం కోఆర్డినేటర్ ఏదలాపురం తిరుపతి, బాలల హక్కుల ప్రజా వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ బైరి చంద్రశేఖర్ ఉమ్మడి వరంగల్ జిల్లా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షురాలు గొల్లన బాలమణి తాళ్లపల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# హోంగార్డును సత్కరించిన అదనపు డిసిపి

వరంగల్ క్రైం నవంబర్ 24 ప్రభాతవా

వ్తరంగల్ పోలీస్ కమిషనరేట్ హోంగార్డ్స్ విభాగంలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి సోమవారం పదవీ విరమణ పొందిన హోంగార్డ్ ఐలయ్యను ఆర్మడ్ రిజర్వుడు అడిషనల్ డీసీపీ సురేష్ కుమార్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపి నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ తో పాటు పదవి విరమణ చేసిన హోంగార్డ్ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# పాలకులను ప్రశ్నిస్తేనే మనుగడ:

### తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య

భీమదేవరపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:

ముల్కనూర్ లో భారత రాజ్యాంగ విశిష్టతపై అవగాహన కార్యక్రమం జేఏసీ నాయకులు నిర్వహించారు. సోమవారం రోజున ఏ కెవిఆర్ కళాశాల ప్రాంగణంలో భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ డ్యాగల గల సారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు అంబటి నాగయ్య హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులను ప్రశ్నిస్తేనే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుందని ఉన్నారు. భారతదేశ రాజ్యాంగం పై, భారతదేశం గూర్చి మాట్లాడిన వివిధ దేశాల నాయకులు మాట్లాడిన తీరును విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్, ప్రభుత్వ నిషేధిత పదార్థాలకు బానిసలై భవిష్యత్తును అంధకారంలోకి చేసుకోవద్దని విద్యార్థులను కోరారు. ప్రతి పౌరుడు విద్య వైపు ప్రయాణించి విద్యావేత్తలుగా ఎదగాలని, రాజ్యాంగాన్ని అవగాహన చేసుకోవాలని ఇతరులకు సైతం అవగాహన కల్పించే విధంగా ఎదగాలని విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గజేఏసీ కవ్వ లక్ష్మారెడ్డి, మేకల వీరన్న, ప్రొఫెసర్ వీరన్న , ఏ కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల శ్రీకాంత్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్, సదానందం, గాండ్ల పద్మ, రేణిగుంట్లబిక్షపతి మాట్ల వెంకటస్వామి, తాళ్లపల్లి ఆశీర్వాదం, లక్ష్మణ్ గౌడ్, వేముల జగదీష్, నాగిళ్ల సారయ్య, చందర్ శ్రీకాంత్, తిరుమల రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పరామర్శించిన నాయకులు

భీమదేవరపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:

మాణిక్య పూర్ లో బుర్ర రాజయ్య గౌడ్ కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించారు. సోమవారం రోజున ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బుర్ర రాజయ్య కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోమంచిర్యాల జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పూదరి చంద్రమోహన్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకన్న, ఊదరి కుమారస్వామి, రాజశేఖర్ వెంకట్ రాజం, మల్లయ్య, పాల్గొన్నారు.



# దొడ్డుబియ్యంతో (ప)రేషన్ డీలర్లు..!

**- ముక్కిపోతున్న దొడ్డుబియ్యం**

**- మార్చినెలలో మిగిలిన స్టాక్‌ను తరలించని వైనం**

**- డీలర్లకు తలనొప్పిగా మారిన దొడ్డుబియ్యం**

*బచ్చన్నపేట, నవంబరు 24 ప్రభాతవార్త :*

పౌరసరఫరాలశాఖ నిర్లక్ష్యంతో బచ్చన్నపేట మండలంలోని రేషన్‌షాపుల్లో కోట్లాది రూపాయల విలువైన దొడ్డుబియ్యం ముక్కిపోతున్నాయి. ఇప్పటికే దాదాపు 60శాతం మేర దొడ్డుబియ్యం పురుగులు పట్టి పాడైపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈఏడాది ఏప్రిల్ నుంచి పేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తోంది. అంతకుముందు దొడ్డుబియ్యాన్ని అందజేసింది. దీంతో మండలంలోని 34రేషన్ షాపుల్లో దొడ్డుబియ్యం అలానే 320క్వింటళ్లు నిల్వ ఉండిపోయాయి. ఇప్పటికే దొడ్డు బియ్యాన్ని రేషన్‌షాపుల నుంచి తరలించాల్సి ఉన్నా నెలలు గడుస్తున్నా పౌరసరఫరాలశాఖ తరలించడం లేదు. ఫలితంగా రేషన్ దుకాణాల్లోనే దొడ్డు బియ్యం ముక్కిపోతున్నాయి. ఎలుకలుతిని పురుగులు పట్టి పూర్తిగా పనికిరాకుండా పోతున్నాయి. రేషన్ దుకాణాల్లో ప్రభుత్వం గతమార్చి నెల వరకు దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసింది. అయితే కొంతమంది రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లకపోవడంతో స్టాక్ దుకాణాల్లోనే ఉండిపోయింది. వాస్తవానికి మిగిలిన ఈ బియ్యాన్ని ఏప్రిల్ నెలలోపే రేషన్‌షాపుల నుంచి తరలించాలి. అయితే ప్రభుత్వం ఏప్రిల్ నుంచి సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుండడంతో మార్చిలో మిగిలిన దొడ్డు బియ్యం రేషన్‌షాపుల్లో నిల్వ ఉండిపోయింది. స్టాక్ వివరాలను డీలర్లు పౌరసరఫరాలశాఖకు అందజేశారు. పౌరసరఫరాలశాఖ ఆ బియ్యాన్ని వెనక్కి తీసుకెళ్లాల్సి ఉన్నా ఎనిమిది నెలలు గడిచినా ఇప్పటివరకు తరలించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మిగిలిపోయిన బియ్యం తాలూకు మిషన్‌ను కూడా 8 నెలలుగా పౌరసరఫరాలశాఖ రేషన్ డీలర్లకు చెల్లించడంలేదు. దొడ్డు బియ్యాన్ని తరలించాలని రేషన్ డీలర్లు అధికారులకు వినతులు ఇచ్చినా ఫలితం లేకుండాపోతోంది. ఒక్కోరేషన్ దుకాణంలో సుమారు 20నుంచి 30క్వింటాళ్లకు పైగా దొడ్డుబియ్యం ఉన్నట్టు సమాచారం. వీటి మొత్తం విలువ కోట్లలో దాకా ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా పౌరసరఫరాలశాఖ అధికారులు స్పందించకపోవడంపై రేషన్ డీలర్ల సంఘాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యానికి పట్టిన పురుగులు, ఎలుకలు సన్నబియ్యంపై కూడా పడుతున్నాయని డీలర్లు వాపోతున్నారు. ఫలితంగా సన్న బియ్యాన్ని తీసుకోవడానికి వినియోగదారులు ఆసక్తి చూపడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

**- ఉన్నతాధికారులకు తెలియచేస్తాం..: తహసీల్దార్ రామానుజచారి**

బచ్చన్నపేట మండలంలో పలు గ్రామాలలో రేషన్ షాపులో దొడ్డుబియ్యం నిల్వల ఉన్న విషయం రేషన్ డిలర్లు మాకు రిపోర్టు ఇచ్చారు. రిపోర్టును ఉన్నతాధికారులకు తెలిజేస్తాను.



## జనగామ వార్త



## మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

*తరిగొప్పుల, నవంబరు 24 ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తరిగొప్పుల మండలంలో సోమవారం పలు తనిఖీలను నిర్వహించి అనంతరం ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణిని పరిశీలించి, ప్రతీ మహిళ కి చీర అందాలని పంచాయతీ సెక్రటరికి పలు సూచనలు చేశారు. అనంతరం అబ్దుల్‌నాగారంలో ఏర్పాటుచేసిన ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో పలు రిజిస్టర్‌లను పరిశీలించి, ఏరోజుకి ఆరోజు వచ్చిన ధాన్యాన్ని తేమశాతం రాగానే కొనుగోలు జరగాలని, ఎక్కువ



రోజులు ధాన్యంపెట్టుకొని రైతులకు ఇబ్బంది కలగజస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆతరువాత అదే గ్రామపంచాయతీలో జరుగుతున్న చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు గౌరవంతో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఇప్పటికే లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని వెల్లడించారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని పొదుపు సంస్కృతిని, వ్యాపార లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. చివరగా కస్తూర్బా బాలికల పాఠశాల ని సందర్శించి మధ్యాహ్న భోజన వంట సరుకులు, సామాగ్రిని పరిశీలించి సరుకులను ఎప్పటికప్పుడు తాజాగా తెప్పించుకోవాలని, మెనూప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. దిక్సూచిలో భాగంగా నిర్వహించిన హెల్త్‌క్యాంప్‌లో అందరికి హెల్త్ కార్డులు వచ్చాయా, అందులో పొందుపరిచిన టెస్ట్‌లను చేసారా లేదా అని నేరుగా విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మైపాల్‌రెడ్డి, ఎంపీడీఓ లావణ్య, ఎంపీవో క్రిష్ణకుమారి, ఆర్ఐ ఆంధ్రయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆశ్రమపాఠశాల విద్యార్థి గౌతం

*జనగామ టౌన్, నవంబరు 24 ప్రభాతవార్త :*

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి అండర్ 14వాలీబాల్ బాలుర ఈనెల 18న వరంగల్‌లో నిర్వహించిన వాలీబాల్ క్రీడలలో జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ



ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థి జి.గౌతం చాలా చక్కటి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈసందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాటోతు లచ్చిరాం మాట్లాడుతూ ఈనెల26 నుండి 28వరకు పెద్దపల్లి జిల్లాలో జరిగే వాలీబాల్ క్రీడలలో పాల్గొననున్నాడని తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన జి.గౌతమ్‌కు, చక్కటి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ జె.ఉపేందర్ లను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ఉపాధ్యాయులు వార్డెన్ బి.హరిచంద్, రాజయ్య, శత్రు, పరమేశ్వర్, స్వరూప, సారయ్య, కవిత తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పారిశుధ్యంపై దృష్టిసారించండి

*నర్మెట, నవంబరు 24 ప్రభాతవార్త :*

పారిశుధ్యంపై దృష్టి సారించాలని, అలాగే తాగునీటి ట్యాంకులను 15రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయాలని మిషన్ భగీరథ ఈఈ, మండల ప్రత్యేక అధికారి వైద్యం శ్రీకాంత్ తెలిపారు. నర్మెట మండలంలోని పలు గ్రామాలలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం నర్మెట గ్రామపంచాయతీని సందర్శించారు. ఈసందర్భంగా వందశాతం పన్నులను వసూలు చేయాలని, నీటి సరఫరాలో లోపంరాకుండా చూడాలని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి కందుకట్ల శ్రీధర్‌కు పలు సూచనలు చేశారు. ఆయనవెంట ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ ప్రజ్వల్, బిల్ కలెక్టర్ చిర్రా వెంకట్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వరం లయన్స్‌క్వెస్ట్ కార్యక్రమం

*జనగామ టౌన్, నవంబరు 24 ప్రభాతవార్త :*

విద్యార్థులకు నైతిక విలువలు, పాజిటివ్ లెర్నింగ్, వ్యక్తిత్వ వికాసం, సామాజికాభివృద్ధి, ఆరోగ్యం, రక్షణ, నాయకత్వ ప్రస్థానం, సేవాదృక్పథం తదితర అంశాలపై బోధనాంశలు గల లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం విద్యార్థులకు వరం లాంటిదని లయన్స్ క్వెస్ట్ మాస్టర్ ట్రైనర్ లయన్ కొండపల్లి రేణుక అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్న రెండు రోజుల ఉపాధ్యాయ శిక్షణశిబిరంలో పాల్గొని ఆమె శిక్షణ ఇస్తున్నారు. సోమవారం ఉదయం ఏకశిల బిఇడి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి క్వెస్ట్ జిల్లా చైర్మన్ లయన్ కానుగంటి సుభాష్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న పది పాఠశాలల నుండి 25మంది టీచర్లు శిక్షణ శిబిరం లో పాల్గొంటున్నారని, వారు ఈ రెండు రోజులపాటు పాటించవలసిన నియమాలను వివరించారు. ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా విద్యార్థులు తమ సత్ప్రవర్తన ద్వారా ఉత్తమ పౌరులుగా రాణించుటకు లయన్స్‌క్వెస్ట్ కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ లయన్ రామిని శ్రీనివాసులు అభ్యాసకులకు అభినందనలు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ కారంపూడి సత్యనారాయణ, కోశాధికారి లయన్ సుదగాని ప్రవీణ్, శిబిరం కోఆర్డినేటర్ లయన్ కె. రాజశేఖర్‌రెడ్డి, ఏకశిల బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కోర్టుకేసు విచారణకు హాజరైన జిల్లా కాంగ్రెస్‌నాయకులు

*జనగామ టౌన్, నవంబరు 24 ప్రభాతవార్త :*

2020 సంవత్సరంలో రాహుల్ గాంధీపై ఉత్తరప్రదేశ్ పోలీసులు అనుచితంగా వ్యవహరించిన తీరును వ్యతిరేకిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో లింగాలఘణపురం మండలం నెల్లుట్ల బైపాస్‌లో రాస్తారోకో చేయగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టగా సోమవారం జనగామ జిల్లా కోర్టులో జిల్లా కాంగ్రెస్ నాయకులు హాజరైనట్లు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ తెలిపారు. కోర్టు పేషీకి హాజరైన వారిలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్‌తోపాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనసి క్రాంతి, యూత్ కాంగ్రెస్ నాయకులు అఫ్రోజ్, మహేష్, మధు, సాయి, శ్రీనివాస్, వినోద్ తదితరులు ఉన్నారు.



# ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలి

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట నవంబర్ 24 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వము ఇందిరమ్మ పేరు మీద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేస్తున్నది,ఇది కేవలం మహిళ స్వయం సహాయక గ్రూపులలో సభ్యులుగా ఉన్న మహిళలకు మాత్రమే చీరలు అందిస్తున్నది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన మహిళకు ఆంక్షలు లేకుండా ప్రతి సంవత్సరము బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వము అనేక ఆంక్షలతో మహిళల అందరికీ చీరలు ఇవ్వడం లేదు, రెండుసార్లు మహిళలకు బతుకమ్మ పండుగకు ఇవ్వాల్సిన చీరలు కూడా ఇవ్వలేదు,రేవంత్ రెడ్డి



ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో మహిళలకు మహాలక్ష్మి పథకం పేరు మీద అనేక రకాలైన హామీలు ఇచ్చింది ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తామని, ప్రతి విద్యార్థినికి స్కూటీ ఇస్తామని చెప్పి మహిళల చేత ఎన్నికలలో ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు పూర్తి అయిన మహిళలకు ఇచ్చిన హామీని ఒకటి కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదన్నారు.కుటుంబంలో ఇద్దరికీ అవ్వ, అత్త, కోడలుకు ఇలా ఎంతమంది మహిళలు ఉంటే అంతమందికి 2500 పెన్షన్ తోపాటు వృద్ధులకు 4వేల పెన్షన్ ఇస్తానని బూటకపు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, కళ్యాణ లక్ష్మి పథకంలో 1 లక్ష రూపాయల తోపాటు తులం బంగారం ఇస్తామని కూడా హామీ ఇచ్చింది నేడు కేవలం కొన్ని హామీలు మాత్రమే నెరవేర్చి చేతులు దులుపుకుంటుంది. మహిళలకు మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలంతా కలిసి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కోరారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం


## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నెక్కొండ, నవంబర్ 24, ప్రభాతవార్త



ప్రతి రైతు దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ గిట్టుబాటు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు.సోమవారం నెక్కొండ మండలం నాగారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రాపాక కిరణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,కొల లక్ష్మణ్,నాగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు ఆశీర్వాదం ఏసిపి మోహన్



చెన్నారావుపేట,నవంబర్ 24,ప్రభాతవార్త

చెన్నారావుపేట రాజీవ్ నగర్ కాలనీలో నూతన దంపతులను ఏసిపి గండ్రాతి మోహన్ ఆశీర్వదించారు.కాలనీకి చెందిన జంగిలి కుమారస్వామి సునీత దంపతుల కుమార్తె కోమల యాకాంబరం వివాహ వేడుకలు జరిగాయి.ఇందులో పాల్గొన్న ఏసిపి దంపతులను ఆశీర్వదించారు.వీరి వెంట కందిక సునీల్ కుమార్, ఆకుల పెళ్లి రమేష్, జంగిలి సుధాకర్,జిల్లా రాజు,టేకుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని కోనాపురం గ్రామంలో సోమవారం గౌడ కులస్తులు గ్రామ దేవతలకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకంఠమహేశ్వర స్వామి విగ్రహాల పునః ప్రతిష్టాపన వేడుకల్లో భాగంగా గౌడ సంఘం మహిళలు బిందెలతో జలాభిషేకం చేపట్టారు.ఈ సందర్భంగా డప్పు చప్పులతో గౌడన్నలు గ్రామంలోని వివిధ గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరి పొలిమేరలో మామిడి తోరణాలు కట్టారు.ప్రతి ఇంటి నుండి జల బిందెలతో ఊరేగింపుగా గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం సమీపంలోని కంఠమేశ్వర స్వామి ఆలయానికి తరలివచ్చి కంఠమహేశ్వర ఆలయం వద్ద జలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గీత కార్మికులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళకి ఇందిరమ్మ చీరలు అందిస్తాం



నెక్కొండ, నవంబర్ 24,ప్రభాతవార్త

ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను అందిస్తామని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల అధ్యక్షులు బక్కి అశోక్ అన్నారు.సోమవారం నెక్కొండ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా మహిళా సంఘాలలో సభ్యులు కానప్పటికీ రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళకు చీరలను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రాపాక కిరణ్,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నర్సంపేట, నవంబర్ 24,ప్రభాతవార్త



ఈనెల 30వ తేదీన వరంగల్‌లోని రైతు భవన్‌లో జరిగే సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపియుఎస్ఐ పార్టీ, డిబిఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ద్రైద వెంకన్న అన్నారు.దళిత బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనుబోతుల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే నిర్వహించిన మానవ హక్కుల ఉద్యమ చరిత్ర నేపథ్యాన్ని కేంద్రంగా తీసుకొని సిపియుఎస్ఐ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే పూలే 135 వర్ధంతిని పురస్కరించుకొని కరపత్రవిష్కరణ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్ తరాలకు పూలే చరిత్రను తెలియజేసే విధంగా ఈనెల 30వ తేదీన వరంగల్ లోని రైతు భవన్ లో జరిగే సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నర్సంపేట ప్రజలకు పిలుపునిచ్చారు. పూలే 135 వర్ధంతి సభ అధ్యక్షులు సి పియుఎస్ఐ పార్టీ డిబిఎస్వి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శరత్ మాట్లాడుతూ పూలే ఆశయాల్లో భాగంగా మారోజు వీరన్న కలలుగన్న బహుజన రాజ్య స్థాపన కోసం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యత కేంద్రంలో భాగంగా జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మరోసారి కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు గడ్డం సరిత, స్వప్న, కవిత, రజియా, రాజక్కలతో పాటు స్థానికుడు బహుజన నాయకుడు దళిత బహుజన రాజ్యాధికార పోరాటం వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు పాల్గొని కరపత్రల ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుంటూరు పల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని గుంటూరుపల్లె గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట మండలం పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్, నర్సంపేట మండల వైస్ ప్రెసిడెంట్ దౌడు భాస్కర్, నర్సంపేటప్రధాన కార్యదర్శి గజ్జి రాజు, నర్సంపేట మండల అధ్యక్షురాలు సాంబలక్ష్మి, గ్రామ సమైక్య మండల అధ్యక్షురాలు గోడిశాల రమాదేవి,గుంటూరు పల్లె అధ్యక్షురాలు బరిబట్ల రాజేశ్వరి, సీసీ వనమ్మ జ్యోతిక, వివోఏ వంకంటి సునీత, కాంగ్రెస్ గ్రామ పార్టీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక రిజర్వేషన్లు శాస్త్రీయ బద్దంగా లేవు

## -జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి



నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

స్థానిక ఎన్నికల కోసం హడావుడిగా ప్రకటించిన రిజర్వేషన్లు శాస్త్రీయ బద్దంగా లేవని,రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మాదన్నపేట గ్రామంలో అనుమాల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అందుకోసం తమ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఉన్నాయని కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆచరణలో విఫలమై బీసీలకు తీరని ద్రోహం చేశాయని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్ల అంశం కోర్టులో ఉండగానే ఎటు తేలకుండానే ఎన్నికలకు వెళ్లడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు.జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.మరోవైపు కొన్నిచోట్ల ఎస్టీ జనాభా లేని దగ్గర ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించారన్నారు.అగ్రవర్ణాల కుట్రలో బీసీలు బలవుతున్నారన్నారు.మేమెంత మందిమో మాకు అంత వాటా అనే నినాదాన్ని అందుకొని బీసీ సమాజం మేల్కొని ఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు.దోపిడి పాలకవర్గాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు గుర్రం రవి,ఆకుల రాజేందర్,దండు సమ్మయ్య,కేశెట్టి సూరయ్య,శ్రీనివాస్,కందికొండ సాంబయ్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లబెల్లి,నవంబర్ 24,ప్రభాతవార్త

మేడపల్లి గ్రామానికి చెందిన భూమ చంద్రయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.కాగా నిరుపేద కుటుంబానికి చెందిన చంద్రయ్య కుటుంబాన్ని సిద్దిపేట మాజీ కౌన్సిలర్,ముదిరాజ్ కుల ప్రముఖులు పెసరు రాజన్న ముదిరాజ్ రూపాయలు 5వేలు ఆర్థిక సహాయం,ఒక క్వింటా బియ్యం అందించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ,మండల ముదిరాజ్ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి దందా...!

. ఆర్టీఓ కార్యాలయంలో రాజ్యమేలుతున్న అవినీతి....?
. బ్రోకర్ల చాటున జరుగుతున్న అవినీతి దందా
. ప్రతి రోజు చేతులు మారుతున్న రూ.లక్షలు
. ఆర్టీవో కార్యాలయంకు వెళ్లలంటే జంకుతున్న సామాన్యులు

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, నవంబరు 24:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆర్టీఓ కార్యాలయంలో అవినీతి రాజ్య మేలు తుందా....?. కార్యాలయలంలో రోజు రూ.లక్షల్లో చేతులు మారు తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ ప్రజల నుంచి పైస్థాయి వ్యక్తుల వరకు ఆర్టీఓ కార్యాలయం వైపు వెళ్లలంటేనే జంకుతున్నారు. పైసా లేనిదే పని కాదాని.... పైసా ఇవ్వకపోతే పని పక్కన పెట్టేస్తారని సామాన్యులు ఆవేదన చెందిన సందర్భాలు కోకొల్లలు. ఆర్టీఓ కార్యాలయంలో పని అంటేనే జనాలు జంకుతున్నారంటే ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఏది ఏమైనా జిల్లాలో ఇంత పెద్దమొత్తంలో బహిరంగంగా అవినీతి జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం కొసమెరుపు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి.




. బ్రోకర్ల చాటున్న అవినీతి దందా

ఆర్టీఓ కార్యాలయంలో బ్రోకర్లు లేనిదే ఏఒక్క పని కాదానే వాదనాలున్నాయి. ప్రతి పనికి బ్రోకర్‌ను సంప్రదించనిదే పని కాదంటే అతిశయొక్తి కాదు. డ్రైవింగ్ లైసెన్స్ నుంచి మొదలుకొని రిజిస్ట్రేషన్, ఆర్టీఓ కార్యాలయంలో అయ్యే ప్రతికి బ్రోకర్‌ను సంప్రదించాల్సిందే అంటే పరిస్థితి అర్థం చేసుకోండి ఆర్టీఓ కార్యాలయంలో బ్రోకర్ల దందా ఏ విధంగా ఉందో... ప్రతి రోజు ఆర్టీఓ కార్యాలయంలో రూ.లక్షల్లో చేతులు మారుతున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రతి పనికి ఓ రేటు కట్టి పనిచేస్తుంటే రూ.లక్షలు చేతులు మారకపోవడం ఏంటనే వాదనలు కుడా ఆర్టీఓ కార్యాలయం సర్కిల్‌లో వినిపిస్తుంటాయి. ఆర్టీఓ కార్యాలయంలోకి వచ్చే బ్రోకర్ల సంఖ్య ఈ మధ్య కాలంలో తక్కువ అయినప్పడికి మధ్యే మార్గంగా దరఖాస్తుదారునితోనే ఆఫీస్ రోక్కంను పంపిస్తూ " రా...రాజును " కలువండి అంటూ పంపిస్తున్నట్లు సమాచారం.

. మాన్యువల్ పత్రంపైనే ఏజెంట్ కోడ్...

డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇతర ఆర్టీఓ సంబంధిత పనుల కోసం ప్రతిది ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాల్సి ఉంటుంది. మీ సేవ కేంద్రాల ద్వారా ఆర్టీఓ కార్యాలయ సంబంధిత పనికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఫారంను ఆర్టీఓ కార్యాలయంలో చూపించి పని చేయించుకోవడం అసలు పని.. కానీ ఇక్కడ బ్రోకర్ వ్యవస్థ సీన్ లోకి రావడంతో సామాన్యులు ప్రతి పనికి వారినే సంప్రదిస్తూ శిస్తు చెల్లించుకుంటున్నారు. గతంలో ఆర్టీఓ కార్యాలయంకు ఇచ్చే కమీషన్ సొమ్మును బ్రోకర్లు నేరుగా అధికారులకే ఇచ్చేవారు. ఇప్పుడు నిఘా పెరగడంతో బ్రోకర్లు ఆఫీస్‌లోకి రాకుండా మ్యానువల్ పత్రంను ఆన్‌లైన్ పత్రాలను జతచేస్తున్నట్లు సమాచారం. దీనికి ధృవీకరణ పత్రం అంటూ పేరు పెట్టిఅందుబాటులోకి తెచ్చినట్లు సమాచారం. ఆ పత్రంపైనే ఏజెంట్ కోడ్‌ను అధికారులకు తెలిసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. తద్వారా ఏ ఏజెంట్‌ను నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయనేది అధికారులకు ఇట్టే తెలిసిపోయి... వారి నుంచి ఎంత కమీషన్ వస్తుందనేదానిపై ఓ లెక్కకు వస్తున్నాట్లు సమాచారం. మాన్యువల్ పత్రంపై ఇంచార్జీ ఆర్టీఓ సంధానిని వివరణ కోరగా ఆన్‌లైన్‌లో అన్ని వివరాలు సరిగ్గా ఉండకపోవడంతో ధృవీకరణ పత్రం తీసుకుంటున్నట్లు తెలిపారు.




## దంతాల సంరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**భూపాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్థానిక స్మైల్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ నాగజ్యోతి దంతాల సంరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఎక్కువగా ఐస్ క్రీమ్స్ చాక్లెట్స్ తిని సరిగా బ్రష్ చేయకపోవడం వల్ల జీవితాంతం ఉండాల్సినటువంటి దంతాలు త్వరగా పాడే అవకాశం ఉందని, బ్రష్ చేసుకునే విధానం దంతాలను సంరక్షించు కునే బాధ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి సరైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ల సలహాలు, సూచనలు, విద్యార్థులు తప్ప కుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజిఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, డీన్ స్వామి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి (గణపురం), నవంబర్24,ప్రభాతవార్త** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం సాయంత్రం భూపాల పల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అద్దె బస్సులకు యజమానులను చేయడం, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ లాంటి ఎన్నో కార్యక్రమాలను ఇస్తున్నట్లు తెలిపారు.!!సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.. పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు..మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 13 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.2,88,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి అని అన్నారు. సీఎం



రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అనంతరం కర్కపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో కర్కపల్లి ఆర్ అండ్ బీ రోడ్డు నుండి సబ్బిడికుంట వరకు, రూ.50 లక్షలతో కర్కపల్లి ఆర్ అండ్ బీ రోడ్డు నుండి మామిళ్ళ గడ్డ వరకు నూతనంగా నిర్మించిన రోడ్లను ప్రారంభించారు. లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో మేకల మండి చుట్టూ రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ మరియు రూ.30 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభించారు. అదేవిధంగా, రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

## గని ఆవరణలో నిరసన కార్యక్రమం

**భూపాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త**



కంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ విధానంను నిరసిస్తూ భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఆరవగనిలో ఏఐటీయుసి ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గని మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ మెంబర్ చంద్రమోళి, ఇన్స్పెక్టర్ రాజన్న, నాయకులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమస్యల సాధన సభ పోస్టర్ ఆవిష్కరణ

**భూపాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త**



అంబేద్కర్ భవన్ హనుమకొండలో ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు శ్వారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్ అధ్యక్షతన జరగబోయే సమావేశానికి అందరూ ఉద్యోగులు తప్పనిసరిగా హాజరై సభను విజవంతం చెయ్యాలని కోరుతూ సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐ డి ఓ సి కలెక్టర్ కార్యాలయములో అన్ని డిపార్ట్మెంట్ శాఖల ఉద్యోగులు మరియు పెన్షనర్లు ఉద్యోగులు జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బూరుగు రవి కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి వచ్చిన ఆకుల రాజేందర్ ,వరంగల్ జిల్లా గివిబివి అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఈ కార్యక్రమం లో ఉద్యోగుల సమస్యల సాధన సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చెయ్యడము జరిగినది. ఈ సందర్భంగా ఉద్యోగుల యొక్క సమస్యలు చాలా కాలము నుండి పెండింగ్ ఉన్న వాటిలో ముఖ్యంగా 2023 నుండి పి ఆర్ సి5 డి ఎ లు పెండింగ్ఈ హెచ్ ఎస్ అమలుచేయక సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ ని అమలుపర్చకపోవడం పంచాయతీ కార్యదర్శుల, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అంగన్వాడీ ఉద్యోగుల సమస్య లు మొదలగునవి ఏన్నో సమస్యలు ప్రభుత్వం పరిష్కరించక పోవడము వలన ఈ రోజు ఉద్యోగులు అందరూ కలిసి సమస్యలను సాధించుకొనుటకు పోరాటాల స్పూర్తి తో ఉద్యోగుల సమస్యల సాధన సభ ను ఈనెల 28 న అంబేద్కర్ భవన్ హనుమకొండలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి దశరథ రామ రావు, వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణు గోపాల్, రాష్ట్ర భాద్యులు రాము నాయక్, బింగి సురేష్, లక్ష్మి ప్రసాద్, గ్యానేశ్వర్ సింగ్, అసోసియేటు అధ్యక్షులు సురేందర్ రెడ్డి , జిల్లా కోశాధికారి అన్వార్, మోతె వేణు,మురళీ ధర్ రెడ్డి,శ్రీదేవి, పెన్షనర్స్ ఉద్యోగుల తరుపున కట్ట రాం చంద్రమూర్తి, పుల్లూరు వేణుగోపాల్,భార్గవ్, కిరణ్, రవికుమార్, ప్రవీణ్, రేణుక,అరుణ్, మజీద్, సాంబ శివ రావు, శంకరయ్య దినేష్, పరమేశ్వర్ విజయబాబు, స్వప్న పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**భూపాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త** గుడ్ విల్ ఫౌండేషన్ కార్యక్రమంఉస్మానియా మెడికల్ కాలేజీలో 2020 లో స్థాపించబడిన గుడ్ విల్ ఫౌండేషన్ జయ శంకర్ భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలలోని మొదటి సంవత్సరం విద్యార్థులకు ఐదు సెట్ల పుస్త కాలను పంపిని చేసారు. ఈ కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలలో స్థాపించబడిన గుడ్ విల్ ఫౌండేషన్ మద్దతు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేష్, డాక్టర్ శ్రీధర్ రావు, డా. కీర్తి స్వరూప్, డా. శ్రీనాథ్, డా. ఆంజనేయబాబు, డా. అఫ్రీన్,గుడ్ విల్ ఫౌండేషన్, జయశంకర్ భూపాలపల్లి సభ్యులు వి. వేణు, ఎన్. భాను ప్రకాష్, ఓ. అక్షయ, ఎ. ఆశ్రయ స్టీఫెన్ , టి. సల్మాన్ , బి.ఆదిత్య, ఎస్. రోషిణి తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమానికి పెద్దపీట



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**
రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం సచివాలయం నుండి స్త్రీశిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మహబూబాబాద్ నుండి కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, జెసి అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి చీరెల పంపిణిని నేడు స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలను భాగస్వాములను చేసి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా అమలు చేస్తున్న వడ్డీలేని రుణాల పంపిణీ, ఇందిరా మహిళాశక్తి పెట్రోల్ పంపు, ఆర్టీసీ బస్సుల అద్దె నిర్వహణ, అమ్మ ఆదర్శపాఠశాలలో మౌలిక వసతుల కల్పన, యూనిఫార్మ్ స్టీచ్చింగా, ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్, ధాన్యం సేకరణ, లోన్ ఇన్సూరెన్స్, పాడిపశువులు, మోబైల్‌ఫిష్, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేసూనత చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా చేపట్టి లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు మధుసూదనరాజు, స్వరూప, శ్రీనివాస్, శ్రీకాంత్, స్వరూప, కవిత తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షురాలిని కలసిన వెంకట్‌నాయక్

**మహబూబాబాద్ టౌన్,నవంబర్24,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలిగా భూక్య ఉమామురళినాయక్ నియామకం కావడంతో సోమవారం టిపిసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆమెను కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ మాట్లాడుతూ ఉమా మురళినాయక్ కుటుంబం గత 20,30ఏళ్లుగా పార్టీకి విదేయులుగా ఉంటూ పార్టీ కార్యకర్తలను కలుపుకొని పోతూ పార్టీకి విశేష సేవ చేశారని కొనియాడారు. అదేవిధంగా గతంలో మహబూబాబాద్ మున్సిపాలిటి చైర్మన్‌గా పదవి చేపట్టి ప్రజల అభిమానాన్ని చురగొన్నారన్నారు. ఇలాంటి అనేక పదవులు అదిరోహించాలని ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు రాజు, ఒబిసి పట్టణ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, చెన్న సీతారాములు, సంపంగి రామచంద్రు, ముంజాల రాజేందర్‌గౌడ్, శంకర్‌నాయక్, ఎస్.కె గఫూర్, అశోక్, దుర్గేష్, యుగంధర్‌రెడ్డి, రాంబాబు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇలా అయితే మంచినీరు త్రాగేదేలా..?

**చిన్నగూడూరు,నవంబర్24,ప్రభాతవార్త:**



మండలంలోని జయ్యారం గ్రామంలో గౌడ బజార్‌లో ఉన్న నల్లాల బావి చెత్తచెదారం, నాచుతో నిండి మంచినీరు పూర్తి అపరిశుభ్రంగా ఉన్నాయి. బావిలో పెరుకపోయిన చెత్త తొలగించకుండా నీటిని సరఫరా చేస్తున్నారని గ్రామస్థులు మండిపడు తున్నారు. చెత్త, చెదారం, నాచుతో కూడిన కలుషితమైన నీటిని త్రాగడం వలన అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు చొరవ తీసుకొని చెత్తను తొలగించి పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని వారు వేడుకుంటున్నారు.

## ఋణ మార్పిడి పథకంపై అవగాహన

**మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్24,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా వ్యావసాయ మార్కెట్‌లో సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఋణమార్పిడి పథకంపై జిల్లా న్యాయసేవాధికార సంస్థకు చెందిన మధ్యవర్తి చెన్నా మల్లారెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఋణమార్పిడి ద్వారా రైతులు ప్రైవేట్ దళారీల అధిక వడ్డీ రుణాల నుండి బయటపడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత రుణాలను తక్కువ వడ్డీతో ఉన్న బ్యాంకు రుణాల్లోకి మార్చుకోవడం, రుణామార్పిడి ప్రక్రియలో పత్రాల ప్రాముఖ్యత, బ్యాంకులతో నేరుగా మాట్లాడాల్సిన అవసరం, మధ్యవర్తులపై ఆధారపడకూడదన్న విషయాల్లో రైతులకు సూచనలు చేశారు. రైతులకు అధిక రుణభారానికి సంబందించిన సమస్యలు ఎమైనా ఉన్నట్లైతే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, సెక్రటరీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌పై అవగాహన సదస్సు

**బయ్యారం,నవంబర్24,ప్రభాతవార్త:**బయ్యారం మండలంలో ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌పై ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎంపిడివో దీపిక, ఎంఈవో దేవేంద్రచారిలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2025-26 సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో స్కాలర్‌షిప్ ధరఖాస్తు చేయించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ధరఖాస్తుదారులు ఆధార్, కులం, ఆదాయం, స్టడీ, ఫొటో, బ్యాంక్ అకౌంట్ జీరాక్స్ ప్రతులతో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన నూతన ఎస్పి

**మహబూబాబాద్ టౌన్,నవంబర్24,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా ఎస్పిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శభరీష్ సోమవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు అంశాలపై చర్చించారు.

## శ్రీనివాసరెడ్డికి సాహిత్య పురస్కారం

**మహబూబాబాద్ టౌన్,నవంబర్24,ప్రభాతవార్త:**



సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డికి ఈ నెల 21,22 తేదీల్లో విజయవాడలోని మల్లెతీగ సాహితి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో సాహిత్య పురస్కారం లభించింది. శ్రీనివాస్‌రెడ్డి వ్రాసి వినిపించిన అభివందనం అనే కవితకు సంస్థ అధ్యక్షుడు కలిమి శ్రీ, ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మిశా ఘనంగా సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.

## డీసీసీ అధ్యక్షురాలిని కలసిన బయ్యారం కాంగ్రెస్ నేతలు

**బయ్యారం,నవంబర్24,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలిగా డాక్టర్ ఉమామురళినాయక్‌ను పార్టీ అధిష్టానం నియమించగా సోమవారం



బయ్యారం సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీని పెద్దఎత్తున బలోపేతం చేసుకుంటూ ప్రజలకు అనేక సేవలు అందించాలని మూల మధుకర్‌రెడ్డి కోరారు. ఆయన వెంట సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, తిరుమల చంద్రారెడ్డి, రాసమల్ల నాగేశ్వర్‌రావు, తమ్మిశెట్టి వెంకటపతి, సంపత్, శ్రీనివాస్, రాకేష్, భాషా, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## మహిళల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**చిన్నగూడూరు,నవంబర్24,ప్రభాతవార్త:**



మహిళల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మహిళలకు చీరెల పంపిణీ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో బలోపేతం కావాలని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. రైతు పండించిన చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎవరు అధైర పడొద్దన్నారు. డోర్నకల్ నియోజకవర్గాన్ని విద్య, వైద్యం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆహార్నశలు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, తహాశీల్దారు సంపత్‌కుమార్, ఎంపిడివో సుజాత, చాపల యాదగిరిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షురాలిని కలసిన ప్రవీణ్‌నాయక్

**బయ్యారం,నవంబర్24,ప్రభాతవార్త:**




మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భూక్య ఉమామురళినాయక్‌ను నియమించడంతో సోమవారం జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్-స్వప్న దంపతులు వారి కుమార్తెలు హర్షిణి, హాసినిలతో కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## భూములకు పట్టాలు ఇవ్వాలి

**గార్ల,నవంబర్24,ప్రభాతవార్త:**
గార్ల మండలంలోని కన్నయ్యగూడెం రెవెన్యూ పరిధిలో వివిధ సర్వే నెంబర్ల యందు భూములు కలిగి గత 60ఏళ్లుగా సాగు చేసుకుంటున్న వారికి తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు కోరారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 60ఏళ్లుగా సేద్యంలో ఉన్న భూముల్లో కొంతమందికి పట్టాలు ఇచ్చి మరికొందరికి పట్టాలు ఇవ్వకపోవడం విచారకరం అన్నారు. ఇప్పటికైనా తక్షణమే అధికారులు స్పందించి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటేశ్వర్లు, సాంబయ్య, లక్ష్మయ్య, ప్రశాంత్, రాధమ్మ, ఉపేంద్ర, వెంకటేశ్వరరావు, సీతారాములు, గణేష్, హస్లీ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిడోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

*నర్సింహులపేట,నవంబర్24 ప్రభాత వార్త*

మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ



చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని భవిష్యత్తు తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడబిడ్డలకు సారె పెట్టి మహిళలను గౌరవిస్తున్నారని రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మహిళా సాధికారితే లక్ష ్యంగా పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి పి డి మధుసూదన్ రాజు తహశీల్దార్ రమేష్ బాబు, ఏపీఎం భానోతు రాములు సమైక్య మండల అధ్యక్షురాలు కడుదుల జ్యోతి ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సమ్మెట రాము గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి,సహకార సంఘం వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్,గ్రామ శాఖ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు దస్రు నాయక్,మైనార్టీ నాయకులు రఫీ, సీసీలు రమణమ్మ వెంకన్న మల్సూర్ డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను రారాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

*నర్సింహులపేట,నవంబర్24 ప్రభాతవార్త*


రైతులను రారాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు పండిస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర దక్కేలా ప్రభుత్వం కట్టుబడి ఉండడమే ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.రైతులు తమ పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకునే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించామని,తూకంలో పారదర్శకత పాటిస్తూ చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.రైతుల హక్కులను కాపాడడంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా నిలుస్తుందని అన్నారు.రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మరికొన్ని పథకాలు అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు,,మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,చైర్మన్ రాము గౌడ్,వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్,సొసైటీ డైరెక్టర్లు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వేముల విజయకుమార్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ,అలువాల శ్రీనివాస్, దసరా నాయక్ సోషల్ మీడియా ఇన్చార్జి చిర్ర సతీష్ గౌడ్,రేఖ అనిల్, రఫీ మార్కర్ రమేష్ శ్రీనివాస్ దేవిలాల్ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఉద్యమకారులు

*నర్సింహులపేట,నవంబర్24 ప్రభాత వార్త*

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల మహబూబాబాద్ జిల్లా ముఖ్య సలహాదారు సమ్మెట సమ్మయ్య గౌడ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరల



పంపిణీ కార్యక్రమానికి వచ్చిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు.గుర్తింపు కార్డు ఉన్న ఉద్యమ కారులందరికీ 240 గజాల స్థలాన్ని,పింఛన్లను,ఇతర డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు.స్పందించిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బానోత్ లాలు,మండల ముఖ్య సలహాదారుడు బొమ్మగాని వెంకన్న,ఉపాధ్యక్షుడు ఆకుతోట సాయి కృష్ణ,దూర శ్రీపాల్,వర్షం సోమయ్య,నీలం అంబరీష్,రమేష్,నర్సయ్య తదితరులు ఉన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ...

*తొర్రూరు నవంబర్ 24 ప్రభాతవా*

రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని వెంకటాపురం గ్రామంలో సోమవారం మదర్



థెరిస్సా మండల సమైక్య అధ్యక్షురాలు కనకమహాలక్ష్మి ్ర ప్రారంభించారు. పలు గ్రామాలలో మహిళా సంఘ సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం సునీత మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సంఘంలో లేని మహిళలను సంఘంలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, వివో అధ్యక్ష,కార్యదర్శులు సీసీలు, వివోలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

### తాసిల్దార్ రమేష్ బాబు

*నరసింహుల పేట నవంబర్ 24 ప్రభాత వార్త*

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షి ంచేది లేదని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ రమేష్ బాబు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పరిసర ప్రాంతంలో కొంతమంది రైతులు ప్రభుత్వ భూమిని అన్యకాంతం చేస్తూ ఎలాంటి పర్మిషన్ లేకుండా రహదారులను మూసివేస్తున్నారని రైతుల ఫిర్యాదు మేరకు సోమవారం రెవెన్యూ సిబ్బంది ఆదరణలో అట్టి భూములను పరిశీలించి అక్రమంగా నిర్మాణం చేపట్టిన ఫినిషింగ్ గేటు తొలగించి భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరు కూడా ప్రభుత్వ భూములను ఆక్రమించిన సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు అన్నారు. సీనియర్ అసిస్టెంట్ యాకూబ్ పాషా జిపిఓ యాకూబ్ సర్వేర్ సి నిత్య సిబ్బంది కృష్ణమూర్తి వెంకటరమణ ట్రైనింగ్ సర్వే తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డా.మురళీనాయక్

### ఇందిరమ్మ చీరెల పంపణీ

*నెల్లికుదురు,నవంబర్ 24, ప్రభాతవార్త*

మహిళా సంక్షేమమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని,మహిళల ఆర్థిక ఆభివృద్దికి ప్రజాప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని స్థానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని మయూరీ మండల సమాఖ్య కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే చేతుల మీదుగా



మహిళలకు ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు,రూ.5వందలకే వంటగ్యాస్ ఇలా అనేక సంక్షేమాలను అమలు చేస్తూ ముందుకు పోతుందని,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి మహిళలు అండగా నిలువాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సునిత,మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్ చంద నరేష్,డిపిఎం శ్రీకాంత్,ఏపిఎం నరేంద్రకుమార్,సిఏలు,విఏఓలు,వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు,కాంగ్రేస్ పార్టీ జిల్లా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బిసిలకు అన్యాయం జరిగింది

*నెల్లికుదురు(ఇనుగుర్తి),నవంబర్ 24,ప్రభాతవార్త*

నూతనంగా ఏర్పడ్డ మండలం ఇనుగుర్తి మండలం,మండలం ఏర్పాటయ్యాక ఇదే మొదటిసారి స్థానిక సంస్థల ఎన్నికలు కానీ మండలం ఏ ఒక్క గ్రామపంచాయతీకి గానీ బిసి సర్పంచ్‌లు అవకాశం రాకపోవడం బాదకరమని,ఇదేమి రిజర్వేషన్ తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ కసరబోయిన విజయ్‌యాదవ్ తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడుతూ...మండలంలో 12గ్రామపంచాయతీలు ఉన్నాయని అందులో ఏఒక్క గ్రామం కూడ బిసిలకు అవకాశం రాలేదన్నారు.దీనితో మొత్తం మండలంలో బిసి సర్పంచ్ అభ్యర్థులు లేకుండా తీవ్రంగా బిసి సామాజిక వర్గ ప్రజలు నష్టపోయామన్నారు.12గ్రామపంచయాతీలో 24% రిజర్వేషన్ ఇచ్చినా కనీసం 2బిసి సర్పంచ్‌లకు అవకాశం రావల్సి ఉందన్నారు.ఇది ఇలా ఉంటే మండలంలోని చిన్ననాగారం గ్రామంలో పరిధిలో ఎస్టీలు 70వరకు ఓటర్లు ఉన్నారని,ఈ క్రమంలో ఏ ఒక్క వార్డు సభ్యునిగా ఎస్టీలకు అవకాశం రాలేదన్నారు. రిజర్వేషన్‌లో బిసిలకు తీవ్రంగా నష్ట జరిగిందని,దీనికి అధికారులే బాధ్యులన్నారు.అధికారుల నిర్లక్ష్యంతోనే బిసిలకు సముచిత స్థానాలు రాకుండా పోయాయని,వెంటనే బిసిలకు జరిగేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిపెట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.






## చీరల పంపిణీతో ప్రభుత్వ గౌరవం పెరిగింది

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

మహిళలకు కానుకగా నాణ్యమైన చీరలు అందజేయడం ద్వారా తమ ప్రజా ప్రభుత్వ గౌరవం పెరిగిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ఇందిరమ్మ చీరలను సోమవారం గూడూరులో ఆయన పంపిణీ చేసారు. ఈమేరకు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న ఉదయశ్రీ మండల సమాఖ్య కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇందిరమ్మ చీరల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పేరుతో మహిళలకు నాసిరకం చీరలు అందజేసారని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా పూర్తి నాణ్యతతో కూడిన ఇందిరమ్మ చీరలను అందజేస్తున్నదన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా ఐకెపి అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ మరియన్న, ఎపిడి శ్రీనివాస్, డిపిఎం శ్రీకాంత్, డిఆర్డిఏ ఎపిఎం సుభాస్‌చంద్ర, తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ, సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు మయూరి, విజయ, ఐకెపి ఎపిఎం వీరయ్య, అకౌంటెంట్ జ్యోతి, సిసిలు కుమారస్వామి, యాలాద్రి, వెంకటయ్య, వీరస్వామి, జ్యోతి, పర్వీన్, ఆశ, రోషమ్మ, కోటి, పలువురు విఓఎలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బిసిలకు మొండి చెయ్యి అన్యాయం

### జిఓ 46 రద్దు కోరుతూ వినతిపత్రం

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు మొండి చెయ్యి చూపుతూ రిజర్వేషన్లు ఖరారు చేసిన తీరు తీవ్ర అన్యాయంగా ఉందని బిసిజెఎసి గూడూరు మండల కన్వీనర్ కట్ల విష్ణు ఆరోపించారు. గూడూరులో సోమవారం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బిసిలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటూ అవసరం తీరిన తర్వాత వారిని గాలికి వదిలేస్తున్న తీరుకు ఈ రిజర్వేషన్ల ప్రక్రియే నిదర్శనమన్నారు. గూడూరు మండలంలోని 41 పంచాయతీల్లో కనీసం ఒక్క పంచాయతి కూడా బిసిలను రిజర్వ్ చేయకపోవడం దారుణమన్నారు. పంచాయతి ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం జారీ చేసిన జిఓ 46 బిసిల గొంతును తడిగుడ్డతో కోసే విధంగా ఉందని, బిసి నాయకత్వానికి ఇది ఒక గుదిబండగా మారనుందని అన్నారు. మండలంలో బిసి జనాభా దామాషా ప్రకారం కనీసం 5 గ్రామపంచాయతీలనైనా కేటాయించాల్సి ఉండేనన్నారు. పంచాయతి ఎన్నికల్లో బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే లక్ష్యంతో సోమవారం గూడూరు బిసి జెఎసి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జెఎసి నాయకత్వంతో కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సం టొప్పోకు వినతిపత్రం ఇచ్చినట్లు విష్ణు తెలిపారు. బిసి జనాభా దామాషాకు విరుద్ధంగా ఉన్న ప్రభుత్వ జిఓ 46ను వెంటనే రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లు ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిగే విధంగా రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఆ తర్వాతనే పంచాయతి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేసారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా నాయకులు వేముల వెంకన్న, ముంజాల రాజేందర్, గండి వీరేందర్, ప్రభాకర్, శ్రీధర్, యాకయ్య, సదానందంలతో పాటు మండల బిసి జెఎసి నాయకులు నూకల ఉపేందర్, నూకల సురేందర్, ఆవుల అశోక్, ముంజాల యాకయ్య, వాడిక వెంకన్న, పోతరాజు రవి, వంగపండ్ల మల్లేష్, మండల మల్లేష్‌లు ఉన్నట్లు విష్ణు తెలిపారు.



## బిజెపి ఆధ్వర్యంలో బిర్సాముండా జయంతి

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల గ్రామంలో సోమవారం బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివాసీ వీరుడు భగవాన్ బిర్సాముండా 150వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపి అజ్మీరా సీతారాంనాయక్ పాల్గొని మాట్లాడుతూ ఆనాటి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వారిని తన ఉక్కు సంకల్పంతో ఎదిరించడమే కాకుండా ఆదివాసీ కుటుంబాలకు అండగా నిలబడి వారికి ఆరాధ్య దైవంగా మారాడని అన్నారు. బిర్సాముండా త్యాగాలను విస్మరించకుండా ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.




## బిసిలను రాజకీయంగా అణగదొక్కే కుట్ర

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను రాజకీయంగా అణగదొక్కే కుట్రలకు పాల్పడుతున్నదని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ ఆరోపించారు. గూడూరులో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు రాజకీయ రంగంలో అన్యాయం జరిగే విధంగా ప్రభుత్వ ఆగమేఘాల మీద జారీ చేసిన జిఓ నం 46 ఇందుకు నిదర్శనమన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక



ఎన్నికల్లో బిసిలకు ఖచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని, జిఓ నం 46ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. జిల్లా వ్యాప్తంగా పంచాయతి ఎన్నికలకు సంబంధించి ఈ జిఓ ప్రకారం బిసిలకు ఖరారు చేసిన రిజర్వేషన్లను బట్టి చూస్తే బిసిలకు రాజకీయంగా జరుగుతున్న అన్యాయం పూర్తిగా అవగతమవుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 46 జిఓ ప్రకారం పంచాయతి ఎన్నికలకు వెళ్లే ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బందెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి పెద్ద పీఠ

*కేసముద్రం, నవంబర్ 24, ప్రభాతవా*

మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ అన్నారు. కేసముద్రం రైతు వేదికలో సోమవారం మండలం లోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు ఆగ్రో రంగాలలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అవసరమైన సదుపాయాలన్నీ అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, ఆర్టీవో మెంబర్ రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏవో, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎస్పీ ని కలసిన కాంగ్రెస్ అధ్యక్షుడు

*గంగారం, నవంబర్ 24, ప్రభాత వా*



మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా డాక్టర్ శబరిష్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు సోమవారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రిమెట్రిక్ స్కాలర్‌షిప్ సద్వినియోం చేసుకోవాలి

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

పాఠశాల విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రిమెట్రిక్ స్కాలర్‌షిపు పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ దిశగా వారికి అవగాహన కలిగించే విధంగా మండలంలోని పాఠశాలల హెచ్ఎంలు, హెచ్‌డబ్ల్యుఓలు తమ వంతు సహాయసహకారాలు అందించాలని తహసిల్దార్ నాగభవాని కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో 5 నుండి 8వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న ఎస్సీ విద్యార్థులకు సంవత్సరానికి



బాలురకు రూ.1000, బాలికలకు రూ.1500లు ప్రిమెట్రిక్ స్కాలర్‌షిప్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేయనుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో 9, 10వ తరగతులు చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు డే స్కాలర్లకు రూ. 3500, హాస్టల్స్‌లో ఉండే వారికి రూ.7 వేలు స్కాలర్‌షిప్ అందజేస్తుందని తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ పొందేందుకు ఎస్సీ విద్యార్థులు అసరమైర ధృవపత్రాలతో వారు చదువుతున్న పాఠశాలలకు కేటాయించిన లాగిన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు. ఇందుకు ఆయా పాఠశాలల హెచ్ఎంలు, హాస్టళ్ల హెచ్‌డబ్ల్యుఓలు విద్యార్థులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్యీఓ రవికుమార్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు సాయం

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

మండలంలోని మర్రిమిట్ట గ్రామానికి చెందిన దంపతులు కళ్లెపెల్లి శ్రీను, కృష్ణవేణిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి పిల్లలకు ఆ గ్రామ పొదుపు సంఘ మహిళలు ఆర్థికసాయమందించారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను పరామర్శించి ధైర్యం చెప్పిన పున్నమి గ్రామైక్య సంఘం ప్రతినిధులు తమ వంతు సాయంగా పిల్లలకు రూ.8500లు సోమవారం అందజేసినట్లు గ్రామ మాజీ ఉపసర్పంచ్ వల్లెపు నాగరాజు తెలిపారు.

## తాళం వేసిన ఇళ్లలో చోరీ

*కేసముద్రం, నవంబర్ 24 ప్రభాతవా*

కేసముద్రం మండలంలోని అమీనాపురం గ్రామంలో ఆదివారం రాత్రి బట్టు సుధాకర్ (35), వేలుపు గొండ ఎలియ(48) లు అనే ఇద్దరు వ్యక్తుల ఇండ్లలో దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. దొంగలు



బంగారం, వెండి, నగదు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు చోరీకి గురైన సొత్తు విలువ మొత్తం రూ. 1.12 లక్షలు ఉంటుందని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కేసముద్రం ఎస్సై కె.క్రాంతికిరణ్ తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి



వాక్ ఈవెంట్లో అవార్డు అందుకున్న ఆర్టీసీ ఉద్యోగిని సన్మానించిన ఆర్.ఎం.

నవంబర్ 24, ప్రభాతవార్త,

హన్మకొండ టౌన్ :ఆర్టీసీ ఉద్యోగులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అన్నారు. ఆదివారం కాళోజి కళాక్షేత్రంలో ట్రైసిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 55 ప్లస్ వయస్సు వారికి హాఫ్ మారథాన్ పోటీలలో ఆర్టీసీ వరంగల్ 2 చెందిన 58 సంవత్సరాల ఎడిసి ఎస్. బాబురావు 21 కిలోమీటర్ల వాక్ ను కేవలం రెండు గంటల 46 నిమిషంలో పూర్తి చేసి విశాల్ ఫౌండేషన్ క్రేడాయి వరంగల్, తెలంగాణ రన్నర్స్ క్రియాన్ ఇన్ఫ్రా సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ ట్రై సిటీ ఆఫ్ మారథాన్ నుండి అవార్డు అందుకున్న వరంగల్ 2 డిపోకు చెందిన ఎడిసి బాబురావును ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, అంతేకాక మానసిక సన్నదతత, భౌతిక సన్నదత తోపాటు శరీరానికి మంచి ఫిట్నెస్ వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాబురావు ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ఫిజికల్ ఫిట్నెస్ వలన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు తమ యొక్క విధులను అత్యంత ఉత్సాహభరితంగా చేయవచ్చని, తద్వారా ప్రయాణికుల ను క్షేమంగా వారి గమ్యస్థానాలు చేర్చవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యమే మహాభాగ్యము అన్న విధంగా వాకింగ్ ద్వారా తమ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకొని కుటుంబ సభ్యులతో మంచి జీవనం గడపవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ 2 డిపో మేనేజర్ రవిచందర్ లు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు దుప్పట్లు,శాలువాలు పంపిణీ

నవంబర్24 కాజిపేట్ మండలం(ప్రభాతవార్త)




సోమవారం రోజున ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ మనం మహిళా సంఘం ఆధ్వర్యంలో అసంత భవన్ ప్రాంగణం నందు వయోవృద్ధులకు సంఘీభావ దినోత్సవాన్ని సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,సిస్టర్.నిర్మల ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి కే.జయంతి హాజరై మాట్లాడుతూ సమాజంలో మహిళలు,పిల్లల తర్వాత వృద్ధులే,నిరక్ష్యాన్లికి,వివక్షతకు గురవుతున్నారని కుటుంబ సభ్యుల నిరాదరణ వలన కూడా వయోవృద్ధులు వారి హక్కులను కోల్పోతున్నారని వారి హక్కుల సంరక్షణ కొరకు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ యాక్ట్, ప్రభుత్వం అనేక కార్యక్రమాలు వారి సంక్షేమం కొరకు చేపడుతుందని తెలిపారు.ఒకవేళ వృద్ధులకు ఏమైనా సమస్య ఎదురైనట్టయితే గ్రామాలలో ఏర్పాటుచేసిన వయోవృద్ధుల సంక్షేమ కమిటీకి సమాచారం అందించినట్టయితే వారి సమస్యల పరిష్కారణ కొరకు తగిన సహాయము అందించడం అవసరమైన చర్యలు తీసుకోబడతాయని సూచించారు.ఈ సందర్భంగా వయోవృద్ధులకు దుప్పట్లు శాలువాలు పంపిణీ కార్యక్రమం అన్నది చాలా అభినందనీయమని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వనం సంఘమును అభినందించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, పి.వెంకన్న హాజరై మాట్లాడుతూ సమాజంలో అన్ని ప్రభుత్వ విభాగాలు వృద్ధుల సంక్షేమం కొరకు కలిసి పని చేయాలని కాబట్టి సమాజంలో ఉన్న ప్రతి పౌరులు వృద్ధులను గౌరవించడం,వారి ఆలోచనలు వారి అనుభవాలను వారి వ్యక్తిగసమాజ,సమాజాభివృద్ధి కొరకు తీసుకోవడం చాలా ప్రాముఖ్యమైన విషయమని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమం నందు ముఖ్య రిసోర్స్ పర్సన్ గ వరంగల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్,ఆకుల. మధు హాజరై వృద్ధుల సంక్షేమంపై సందేశాన్ని అందించారు.ఈ యొక్క కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు,బత్తుల.కరుణ,ఎర్ర,శ్రీకాంత్,ట్రె జరర్,సిస్టర్,అమృత,నిర్వాహకులు సిస్టర్,ఆల్బర్ట్ స్టెపి లారెన్స్,వనం సంఘం అధ్యక్షురాలు లోర్ది మేరీ,కోఆర్డినేటర్లు,ఎం అజయ్ కుమార్, కె.రవికుమార్,సుందరి, శ్రీకళ,అనిత,రాజేశ్వరి,పూర్ణిమ,తదితరులతో పాటు సుమారు 450 మంది వృద్ధులు,ఈ సందర్భంగా వృద్ధులందరికీ దుప్పట్లు మరియు శాలువాలు పంపించేశారు.

## యశోద హాస్పిటల్ లో గుండెకు అరుదైన శస్త్ర చికిత్స

నవంబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో గుండెకు అరుదైన శాస్త్ర చికిత్స చేసినట్లు డాక్టర్ విశాల్ తెలియజేశారు. స్థానిక హనుమకొండ యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ నర్సంపేట దగ్గర అమీనాబాద్ కు చెందిన బద్రు నాయక్ అనే వ్యక్తి జూన్ నెలలో తమ వద్దకు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కు వచ్చాడని, శ్వాస ఆడక పోవడంతో పల్పిటేషన్ వంటి గుండె వైఫల్య లక్షణాలతో అతను బాత్రూం కూడా వెళ్లలేకపోయాడని, గుండె స్కాన్ లో ఉన్న కవాటం లీకేజ్ అయిందని మరియు గుండె కండరాల్లో బృహద్దమని చీలిపోయిందని మేము తెలుసుకున్నామని అన్నారు. దాని కారణంగా అతని గుండె వైఫల్యం కలిగిందని, అతనికి ఎమ్మారై స్కాన్ వంటి గుండె యొక్క ఇతర పరీక్షలు చేశామని అన్నారు. పరీక్షల అనంతరం ఇది ప్రపంచంలోనే చాలా అరుదైన కేసు మరియు రోగి చాలా తీవ్రంగా ఉన్నాడు. అతని పరిస్థితిని బంధువులకు వివరించాము. ప్రార్థనతో అతని శస్త్ర చికిత్స కోసం తీసుకు వెళ్ళాము అని అన్నారు. శస్త్ర చికిత్సలో మేము అతని గుండె కవాటాన్ని మార్చాము, మరియు పగిలిపోవడానికి మరియు గుండెకు మధ్య సంబంధాన్ని మూసివేసాము అని అన్నారు. శస్త్ర చికిత్స ద్వారా అతను చాలా బాగా కోల్కున్నాడని, ఈరోజు అతను వ్యవసాయానికి వెళ్లి కష్టపడి పని చేస్తున్నాడని అన్నారు. మరణిస్తున్న ఒక రోగి ఒక ఆశతో తమ వద్దకు వచ్చాడని మేము అతనికి శస్త్ర శిక్ష ద్వారా కాపాడగలిగామని, ఈ కేసులో మేము చాలా విషయాలు నేర్చుకుందామని జాగ్రత్తగా ప్లాన్ చేసి శాస్త్ర చికిత్స చేయడం వల్ల ఫలితం వచ్చిందని అన్నారు. ప్రపంచంలో బృహద్దమని కండరాలలోకి చీలిపోయిన చాలా అరుదైన కేసు ఇది. ఇతర సందర్భాల్లో బృహద్దమని గుండె గదిలోకి చీలిపోతుంది, ఇవే యశోద హాస్పిటల్ లో మేము అన్ని సంక్లిష్టమైన గుండె కేసులను మంచి ఫలితాలు తో చేస్తామని మరియు గుండె, ఊపిరితిత్తుల మార్పిడి కూడా యశోద హాస్పిటల్స్ లో చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా గుండె ఆపరేషన్ చేయించుకున్న ప్రెస్ మీట్ కు వచ్చిన బద్రునాయక్ మాట్లాడుతూ వరంగల్ లోని అనేక హాస్పిటల్ లలో తిరిగామని, మరియు ఖమ్మం లోని అనేక హాస్పిటల్ లలో తిరిగామని ఎక్కడికి వెళ్లినా నువ్వు బ్రతకవు చనిపోతావని అన్నారు తప్ప ఏ ఒక్కరూ నువ్వు బ్రతుకుతావు అని అనలేదని ఒక ఆర్ఎంపీ డాక్టర్ ద్వారా హైదరాబాద్ యశోద హాస్పిటల్ కి వెళ్ళిన తనకు డాక్టర్ విశాల్ దేవుడు లాగా కలిశాడని, నన్ను పరీక్షి ంచిన డాక్టర్ విశాల్ నాకు ధైర్యం చెప్పి శాస్త్ర చికిత్స చేసి బ్రతికించాడని, ఈ రోజున అన్ని పనులు చేయగలుగుతున్నానని, వ్యవసాయ పనులు కూడా చేస్తున్నానని, నా కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉన్నానని, దీనంతటికి కారణం యశోద హాస్పిటల్ డాక్టర్ విశాల్ గారేనని, వారే మాకు దేవుడని అన్నాడు. ఈ ప్రెస్ మీట్ లో డాక్టర్ విశాల్ తో పాటు బద్రు నాయక్, అతని భార్య మరియు యశోద హాస్పిటల్స్ పిఆర్ఓ రాజ్ కుమార్, మణికుమార్ లు పాల్గొన్నారు.

## అల్ఫా ఒమేగా బ్లెస్సింగ్ ఫెస్టివల్‌లో ఎమ్మెల్యే నాయిని

నవంబర్24 కాజిపేట్ మండలం(ప్రభాతవార్త)

కాజీపేట రైల్వే స్టేడియం ఆవరణలో జరిగిన ఆల్ఫా ఒమేగా బ్లెస్సింగ్స్ ఫెస్టివల్‌కి బిషప్ జాన్ మార్కండేయ ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగాహాజరయ్యారు.ఈ కార్యక్రమానికి బ్రదర్ అనిల్ కుమార్ కూడా ముఖ్య అతిథిగా విచ్చేయగా,ఎమ్మెల్యే నాయిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,నాయిని మాట్లాడుతూ పాస్టర్‌గా 40 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసిన బిషప్ జాన్ మార్కండేయకి అభినందనలు తెలిపారు. కాజీపేట, త్రినగర ప్రాంతాల్లో నాలుగు దశాబ్దాలుగా బిషప్ అందించిన సేవలు ప్రశంసనీయం అనిచెప్పారు.సాయంకాలవేళ వేలాది మంది క్రైస్తవ సోదరులను కలవడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర హాజ్ కమిటీ చైర్మన్, కాజీపేట దర్గా పీఠాధిపతి కుస్రూర్ పాషా హాజరవడం ఈ సందర్భం మన నగరంలో మత భేదాలకతీతంగా సోదరభావం, ఐక్యత, భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని ఎమ్మెల్యే నాయిని వ్యాఖ్యానించారు.

## ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు

రాయపర్తి ప్రభాత వార్త నవంబర్ 24



:మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం 40 పంచాయితీలలో నిర్వహించారు. మహిళ స్వయం శక్తి సంఘాల మహిళలతో పాల్గొని అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలను రాయపర్తి మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత గల చీరలు అందించిన ప్రజా ప్రభుత్వానికి మహిళా సాధికత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమని ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపీఎం రవీందర్, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్ కుమార్, రాకేష్, సీసీలు యాదగిరి సమ్మయ్య, సీఏ లు శ్రీలత, ఎండీ. హసీనా, పుష్ప, మయూరి, అనిత, జలజ, సంధ్య, యాకయ్య,మాజీ ప్రజా ప్రతినిధులు, మరియు,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి సోడపు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమ్మద్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ సందేశం నేటి భారత సమాజానికి ఆదర్శం పైన వ్యాచారచన పోటీలు

రాయపర్తి ప్రభాతవార్తనవంబర్ 24



::డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ .బాబు జగ్జివన్ రామ్.మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా విద్యా ర్థులకు బి ఆర్ అంబేద్కర్ సందేశం నేటి భారత సమాజానికి ఆదర్శం అనే అంశంపై స్థానిక జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు . ఈ పోటీలో తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచిన స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి విద్యార్థి షకీరా ప్రథమ బహుమతి దక్కించుకోగా ద్వితీయ బహుమతి ఊకల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి బి విష్ణు,తృతీయ బహుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని రతన్ జ్యోతి గెలుపొందారు. కన్సలెన్సేషన్ విద్యార్థులు మహాత్మా హై స్కూల్ శివకృష్ణ, సోషల్ వెల్ఫేర్ విద్యార్థిని షాలిన్ పాల్ , అను , ఊకల్ స్కూల్ నరేందర్ రాయపర్తి స్కూల్ రాహుల్ షఫ్రీన్ వారికి నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాయపర్తి హైస్కూల్లో బహుమతి ప్రధానోత్సవం చేయనున్నారు. ఈ నిర్వహణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న అయిత మల్లేష్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సువర్ణావకాశం..

-తయారీ సేవా రంగాలలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం

నేడు ఎంపీడీఓ కార్యాలయంలో పరిశ్రమలపై అవగాహన సదస్సు




**కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ కాటారం మండలం ఎంపీడీఓ కార్యాలయంలో నేడు మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిశ్రమల ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ప్రోత్సహించడానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. తయారీ రంగానికి, సేవా రంగానికి ఒక పరిశ్రమలను లేదా సేవారంగంలో ఏదైనా స్థాపించాలని ఉన్నట్లయితే చక్కటి అవకాశాన్ని కల్పించినున్నట్లు తెలిపారు. దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో ముఖ్యంగా సబ్సిడీలు, రుణాలు, మార్కెటింగ్ ఐపిఆర్ తదితరాల వాటిపైన అవగాహన కల్పించడానికి కాటారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి పాల్గొనాలని పిలుపునిచ్చారు. 9440808793 జిల్లా పరిశ్రమల శాఖను సంప్రదించాలని సూచించారు.

## బాల్య వివాహల నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలి..

-చింతకాని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ

-బాలల హక్కులు, బాల్య వివాహలపై అవగాహన సదస్సు



**కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త** జిల్లా సంక్షేమ అధికారిణీ మల్లీశ్వరి ఆదేశాల మేరకు కాటారం మండలం చింతకాని జెడ్పిహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఆధ్వర్యంలో సోమవారం డిహెచ్‌డబ్ల్యూ, సిహెచ్ఎల్, సఖి సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు, బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో, ఆడపిల్లల చదువు, రక్షణ, బాలల హక్కులు, సోషల్ మీడియా ప్రతికూలత, మహిళల సమస్యలు, 181, 1098, 1930 హెల్ప్‌లైన్‌లపై బాలికలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శైలజ, డిహెచ్ఈడబ్ల్యు అనూష, సఖి మాధవి, చైల్డ్ హెల్ప్‌లైన్ సాయిరాం, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట..

-చింతకాని మాజీ ఎంపిటీసీ కొసరి భాస్కర్

-చింతకానీలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



*కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త*

ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని చింతకాని మాజీ ఎంపిటీసీ కొసరి భాస్కర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కొసరి భాస్కర్‌తో పాటు, మేడిపల్లి కిరణ్, ఎన్.సత్యనారాయణ, లస్మయ్య, ఎల్లయ్య, తిరుపతి, చంటి, హరి, శ్రీలత, సీసీ, సీఏ, విఓ పద్మావతి, చంద్రకళ, సునీత, సెక్రటరీ గడ్డం నాగరాజు, స్వశక్తి సంఘ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షునికి ఘన సన్మానం

భూపాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియామకమైన బట్టు కర్ణాకర్ ను సోమవారం పలు సంఘాలు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు సురిమెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బట్టు కర్ణాకర్ ను శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు స్వామి గౌడ్ నిమ్మల భద్రయ్య దొమ్మాటి ఓదెలు తదితరులు బట్టు కర్ణాకర్ ను సన్మానం చేయడం జరిగింది.

## వృద్ధులకు అన్నదాన కార్యక్రమం

భూపాలపల్లి టౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని రవళి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు రవళి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని అమృత వర్షిని వృద్ధుల అనాధాశ్రమం లోని వృద్ధులకు సోమవారం రాత్రి అన్నదానం చేసి వారి ఆశీర్వచనాలు పొందారు అదేవిధంగా పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ కి చెందిన బోనాల సులోచన సత్యనారాయణ నూతన గృహప్రవేశం సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది.

## కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ఆందోళన



మద్దతు తెలిపిన వివిధ పార్టీల నేతలు, యూనియన్ సంఘాలు

**భూపాలపల్లి టౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజునగర్లో గల సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న జర్నలిస్టులు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం వీరి దీక్షలు మూడవ రోజుకు చేరుకోగా దీక్ష శిబిరం నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకొని గేటు ఎదుట బైఠాయించి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు గతంలో తమకు ఇచ్చిన పట్టాలకు వెంటనే స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు ఆ తర్వాత జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను వేరువేరుగా కలిసి తమ సమస్యలను విన్నవించారు సానుకూలంగా స్పందించిన అధికారులు త్వరలోనే స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా వీరు దీక్షకు వివిధ జర్నలిస్టు సంఘాలు సిపిఐ ఏఐటియుసి బీసీ జేఏసీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ టీఎన్జీవోస్ నేతలు సంపూర్ణ సంఘీభావం తెలియజేశారు

## మహిళపై కత్తితో దాడి...

**కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త** కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన తెప్పెల లక్షి ్మ అనే మహిళపై చల్ల శేఖర్ అనే వ్యక్తి కత్తితో దాడికి పాల్పడినట్లు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. పాత కక్షలతోనే దాడికి పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## హైదరాబాదులో గోల్డెన్ టెంపుల్ చైర్మన్ ను కలసిన బుర్ర రమేష్

భూపాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త



హైదరాబాద్ బంజారాహిల్స్ లోని స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయం, హరే కృష్ణ మూమెంట్ తెలంగాణ చైర్మెన్ శ్రీమన్ సత్య గౌర చంద్రదాసను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ సత్య గౌర చంద్ర దాస మాట్లాడుతూ గీతా జయంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భగవద్గీత బుక్స్ విరివిగా భక్త జనానికి చేరవేయాలని కోరినారు. భగవద్గీత మానవాళికి ఎలా ఉండాలో జీవిత సత్యాలు నేర్పే గొప్ప గ్రంథమని కొనియాడారు. భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదవవలసిన గొప్ప గ్రంథమని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భక్తి భావం పెంచటానికి హరే కృష్ణ మూమెంట్ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీమాన్ నమామాత ప్రభుజి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి



**భూపాలపల్లి టౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త:** మున్సిపల్ అధికారులు చెప్పిన అదనపు పనికి వెళ్లి మున్సిపల్ కార్మికుడు బొల్లి రాజయ్య అనుమానాస్పదంగా మృతి చెందాడని ఇప్పటివరకు అధికారులు ప్రజా ప్రతినిధులు ఎవరు స్పందించలేదని కుటుంబ సభ్యులు లాంటి కార్మికుడు చనిపోతే ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని సిఐటియు తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బంధు క్రాంతి ఆవేదన వ్యక్తం చేశారు.. మృతి చెందిన కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కుటుంబంలో ఇద్దరికీ పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని ప్రమాదానికి కారణమైన అధికారులను తొలగించి వారితో నష్టపరిహారం ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోకపోతే మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు సుజాత, స్వాతి పలు పార్టీల సంఘాల మద్దతు తెలియజేశారని మిగిలిన ప్రజాసంఘాల పార్టీలు ఈ న్యాయ పోరాటానికి మద్దతు తెలిపాలని ఆయన కోరారు..

## కన్నెపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ..

మహదేవపూర్, నవంబర్ 24, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం మెట్‌పల్లి (కన్నెపల్లి)లో తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి మంజూర్‌తో కలిసి కన్నెపల్లి మాజీ సర్పంచ్ ముల్కల్ల శోభ-రవీందర్ రెడ్డి కన్నెపల్లి డ్వాక్రా మహిళా గ్రూప్ సభ్యులకు 168 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపి సిఏ మొగిలి రమ, కాంగ్రెస్ యూత్ నాయకులు ముల్కల మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాలనలో అపర భగీరథుడు, సామాజిక సేవలో మహనీయుడు

**ఎంతోమంది వికలాంగులకు కృత్రిమ పరికరాల పంపిణీ**

**ఆలయ ఫౌండేషన్ తో అనేక సేవా కార్యక్రమాలు**

**శంకర్ ఐ విజన్ హాస్పిటల్ తో ఉచిత కంటి చికిత్సలు**

**సమాజ సేవే లక్ష్యంగా ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త

ఉన్నత హోదాలో ఉన్నప్పటికీ మనకెందుకులే అని అనుకోకుండా ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు నేనున్నానంటూ ధైర్యం చెప్పి ఆపదలో ఆదుకుంటున్న గొప్ప మహనీయుడు ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి. ఉమ్మడి కరీంనగర్ పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ పాలకుర్తి కి చెందిన పరికిపండ్ల నరహరి నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలు పడుతూ వచ్చారు. తన తండ్రి టైలర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని నడుపుకుంటూ వచ్చిన సందర్భాలను చూసిన పరికిపండ్ల నరహరి జీవితంలో ఏదైనా సాధించాలని దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి ఇతర పనులు చేసుకుంటూ చదువుతూ 2001 లో ఐఏఎస్ కు ఎంపికై తన లక్ష్యాన్ని సాధించుకున్నారు. అయినప్పటికీ ఐఏఎస్ హోదాలో హొయిగా ఉండకుండా సేవే పరమావధిగా భావించి 2013లో ఆలయం ఫౌండేషన్ పేరుతో సంస్థను స్థాపించి ఆ సంస్థతో ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మండల, జిల్లా, రాష్ట్ర కోఆర్డినేటర్లను నియమించి మారుమూల గ్రామస్థాయి నుండి వికలాంగులకు వీల్ చైర్లు, కృత్రిమ పరికరాలు అందించడమే కాకుండా దాదాపు 50 వేల విలువచేసే జైపూర్ ఫుట్స్ ను సైతం అందించిన గొప్ప సేవ గల మహనీయుడు. ఎంతోమంది యువతి యువకులు మధ్యలో టెన్త్, ఇంటర్, డిగ్రీ చదువు ఆపేసిన విద్యార్థులకు హైదరాబాదులోని స్వర్ణ భారతి ట్రస్టు సౌజన్యంతో స్వయం ఉపాధితో స్థిరపడేలా హౌస్ వైరింగ్, ఏసి రిపేరింగ్, మెకానిజం, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర పనులపై శిక్షణ తో పాటు మహిళలకు కుట్టు ఎంబ్రాయిడింగ్, శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్లు అందజేసి తమ కాళ్ళ మీద నిలబడే విధంగా చేశారు. తన తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ స్మారకార్థం స్వగ్రామమైన బసంత్ నగర్ లో 2023లో శంకర్ ఐవిజన్ హాస్పిటల్ భవనాన్ని తను సొంతంగా నిర్మించి ప్రారంభించారు. పేద ప్రజలకు శంకర్ ఐ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు, మందులు అందిస్తూ చికిత్స అవసరమున్నవారికి హైదరాబాదులో ఉచితంగా తమ వాహనాల్లో తీసుకెళ్లి శస్త్ర చికిత్సలను సైతం అందిస్తున్నారు.



మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మధ్యప్రదేశ్ లోని ఇండోర్ జిల్లా కలెక్టర్గా పనిచేసే ఇండోర్ జిల్లాను అభివృద్ధి లో నెంబర్ వన్ స్థానంలో ఉంచడమే కాకుండా స్వచ్ఛత, శుభ్రత పరిశుభ్రత పై అనేక కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ కలెక్టర్గా పేరుపొందిన ఘనత ఐఏఎస్ అధికారి నరహరిది. ప్రస్తుతం భోపాల్ ప్రిన్సిపల్ సెక్యూరిటీ హెల్త్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్నారు. భేటీ బచావో బేటి పడావో పథకానికి రూపకల్పన చేసి కేంద్ర ప్రభుత్వానికి అందించగా ప్రస్తుతం 21 రాష్ట్రాలలో పథకం అమలవుతుంది.

### 12 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు



ఆలయ ఫౌండేషన్లో 12 ఏళ్లుగా పని చేస్తున్నానని నిరుపేదలకు విద్యా, వైద్యం, ఉపాధి, కంటి శస్త్ర చికిత్సలు, వికలాంగులకు కృత్రిమ పరికరాలు అందించడంలో చేయూతని అంది స్తున్నానని, రానున్న రోజుల్లో మరింత మందికి సేవలు చేస్తానన్నారు. 9652110751 ను సంప్ర దించాలి.

గాదే గుణ సాగర్, కోఆర్డినేటర్ ఆలయ ఫౌండేషన్ .

### చిన్నప్పటి నుంచి కష్టాలను చూస్తూ చదివా

చిన్నప్పటినుండి కష్టాలను చూస్తూ ఒకపక్క చదువుకుంటూ మరోపక్క ట్యూషన్ చెప్పి, నాన్నకు టైలరింగ్ లో సైతం సహకరిస్తూ వచ్చే డబ్బులతో లక్ష్యంతో కష్టపడి చదివి ఐఏఎస్ కు ఎంపికై నానని కలెక్టర్ నరహరి అన్నారు. లక్ష్యం కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చనీ నిరుపేదల కష్టాలను చూసానని, నిరుపేదలకు సహాయం చేయాలని 2013లో ఆలయ ఫౌండేషన్ స్థాపించి వాలంటీర్ల ద్వారా సేవలు కొనసాగిస్తున్నానని సేవ చేయడం తనకు ఎంతో సంతోషమని కలెక్టర్ పేర్కొన్నారు.

పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ అధికారి.

## కెవికె ఆధ్వర్యంలో వరిపంట పరిశీలన

గార్ల, నవంబర్24, ప్రభాతవార్త:



గార్ల రెవెన్యూ పరిధిలో వ్యవసాయ శాఖ, కెవికె మల్యాల శాస్త్రవేత్తలు వరి పంట క్షేత్ర సందర్శన చేపట్టి రాబోయే యాసంగి పంటలకు పలు సూచనలు చేశారు. వరి పంట రకాలైన కెఎన్ఎం1638, కెఎన్ఎం7715, డబ్ల్యూజిఎల్1246 రకాలను 120నుండి 125కాల పరిమితి రకాలను ఎంచుకొని మేలైన రకాలను ఎంచుకొని యాజమాన్య పద్ధతులు సకాలంలో పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధ్యమవుతాయన్నారు. వరి విత్తనాలకు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని, నీలి నారుమడికి 1కేజీ విత్తనానికి 1గ్రాం బావిస్టిన్తో కలిపి విత్తనాలను శుద్ధి చేసుకోవాలని తద్వారా విత్తనాల ద్వారా వ్యాప్తి చెందే అగ్గి తెగులును సమర్థంగా అరికట్టవచ్చని, ఆఖరు దుక్కిలో 20కేజిల జింక్ సల్ఫేట్ను కాంప్లెక్స్ ఎరువులతో కలపకుండా విడిగా వేసుకోవాలని తద్వారా జింక్, ఇతర పోషకాలను వినియోగించుకునేలా జింక్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ క్షేత్ర సందర్శనలో కేవికే మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్, శాస్త్రవేత్తలు క్రాంతికుమార్, సుహాసిని, ఏవో రామారావు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించాలి

బయ్యారం, నవంబర్24, ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న కోరారు. సోమవారం స్థానిక ఎంఈవో దేవేంద్రాచారికి సంబంధిత వినతిపత్రం అందజేశారు. అనంతరం నాగేశ్వర్రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణకై కార్మికులు అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందుల్లో కూరకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం కృషిచేసానతమని చెప్పి కార్మికులను శ్రమదోపిడికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. నూతన చట్టాల పేరుతో నాలుగు లేబర్కోడ్లను ఏర్పాటు చేసి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని ఉచిత గ్యాస్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28,29తేదీల్లో జరిగే సిఐటియు నాల్గవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, యశోద, ఉపేంద్ర, లక్ష్మి, విజయ, కోటమ్మ, వెంకటమ్మ, సలీమ, సమ్మక్క, సునిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ డ్రైవర్కు అండగా నిలిచిన ఓసిపి I రిలే ఏ ఉద్యోగులు

**రూ.44,200 ఆర్థిక సహాయం అందజేత**

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



ప్రమాదంలో కాలు విరగడంతోపాటు డయాలసిస్తో బాధ పడుతూ చికిత్స పొందుతున్న సింగరేణి ఓసిపి 1 ప్రైవేట్ డ్రైవర్ వేగోళపు శ్రీనివాస్కు ఓసిపి 1 రిలే ఏ ఉద్యోగులు అండగా నిలిచారు. అతని కుటుంబ ఆర్థిక స్థితిని తెలుసుకున్న రిలే ఏ ఉద్యోగులందరూ జమా చేసి రూ.44,200లను గని మేనేజర్ పాపయ్య, ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్, షిఫ్ట్ ఇన్చార్జి బొంకూరి మోహన్లు శ్రీనివాస్ భార్య లావణ్యకు సోమవారం అందజేశారు. శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. సహాయం అందించిన ఉద్యోగులకు శ్రీనివాస్, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, డిటి రావు, ఉద్యోగులు ఉన్నారు.

## జాతీయ హిందీ నటుడు ధర్మేంద్ర మృతి తిరని లోటు

జగిత్యాల, టౌన్ ప్రభాతవార్త:

ప్రముఖ జాతీయ హిందీ చలన చిత్ర నటుడు, పద్మభూషణ్ ధర్మేంద్ర మృతి జాతీయ కళా రంగానికి తీరని లోటు అని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు అన్నారు.షోలే చిత్రం తో ప్రపంచ చిత్ర రంగానికి పరిచయమై షోలే చిత్రాన్ని ప్రపంచ పుటల్లో ఇప్పటికి చెరగని ముద్రగా స్థిరంగా ఉందని అతని మృతి పట్ల సంస్థ సభ్యులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి రెండు నిమిషాలు మౌనం వహించి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కవులు కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, కటుకం కవిత, మద్దెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ సొసైటీల ద్వారా సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



మల్టీ పర్పస్ ప్రాథమిక సహకార సొసైటీల ద్వారా రైతులకు, ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దంతాలపల్లి, పెద్దవంగర, కంబాలపల్లి, అప్పరాజుపల్లి, గంగారం గ్రామాల్లో నూతన సొసైటీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, రాష్ట్రస్థాయి కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మూడు సొసైటీలకు ఆమోదం తెలిపి ఒక సొసైటీ కొరకు ప్రాథమిక సహకార సంఘ సభ్యుల కమిటీ ద్వారా క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జెసి అనిల్కుమార్, జిల్లా అధికారులు వెంకటేశ్వర్లు, పురుషోత్తం, విజయనిర్మల, వజీర్సుల్తానా, కిరణ్కుమార్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి వ్యక్తి మృతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన రామిడి మల్లారెడ్డి ఆదివారం తన ఇంటి నుండి బర్లను కాచేందుకు వెళ్ళి తిరిగి సాయంత్రం రాక పోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా మల్లారి కుంటలో ప్రమాదవశాత్తూ పడి శవమై తేలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి సోమవారం తెలిపారు.

## డీసీసీ అధ్యక్షురాలిని కలసిన లెనిన్బాబు

మహబూబాబాద్ టౌన్, నవంబర్24, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలుగా నియామకం అయిన ఉమామురళీనాయక్ను సోమవారం నవయుగ యూత్క్లబ్ అధ్యక్షుడు వంకాయల పాటి లెనిన్బాబు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట యూత్ సభ్యులు ఉన్నారు.